గంగావు రాదాయె ఉయ్యాలో
ముందొచ్చె ఆవుల్లారా ఉయ్యాలో
ముని ఆవుల్లారో ఉయ్యాలో
మాయమ్మ చూతురే ఉయ్యాలో
మాయమ్మ లారా ఉయ్యాలో
ఓ చిన్న లేగమ్మ ఉయ్యాలో
ఓ చిట్టి దూడ ఉయ్యాలో
మీ యమ్మ పులితోను ఉయ్యాలో
బాస చేసినాది ఉయ్యాలో
నడుమచ్చె ఆవుల్లారా
నల్లావుల్లారా ఉయ్యాలో
మాయమ్మ చూతురే ఉయ్యాలో
మాయమ్మలారా ఉయ్యాలో
మీ యమ్మ పులితోను ఉయ్యాలో
బాస చేసినాది ఉయ్యాలో
పులిరాజు నొప్పించి ఉయ్యాలో
వచ్చెను గంగావు ఉయ్యాలో
వేగిరమున వచ్చి ఉయ్యాలో
దొడ్లోకి చేరింది ఉయ్యాలో
చిన్న లేగను చూసి ఉయ్యాలో
చింతలే చేసింది ఉయ్యాలో
ముద్దు బసవన్నను ఉయ్యాలో
మురిపెంగా ముద్దాడె ఉయ్యాలో
కొడుకురా బసవన్న ఉయ్యాలో
పాలు ఇస్తా రారా ఉయ్యాలో
పాపడికి పాలిచ్చి ఉయ్యాలో
సుద్దులే చెప్పింది ఉయ్యాలో
కట్టుచుట్టు గడ్డి ఉయ్యాలో
మేయకురా కొడుక ఉయ్యాలో
కట్ట మైసమ్మ ఉయ్యాలో
పట్టేనురా కొడుక ఉయ్యాలో
పుట్టచుట్టు గడ్డి ఉయ్యాలో
మేయకురా కొడుక ఉయ్యాలో
పుట్టలో ఉన్నాది ఉయ్యాలో
బుస్సు నాగన్న ఉయ్యాలో
బుద్ధి కలిగి ఉండు ఉయ్యాలో
పోయి వస్తా కొడుక ఉయ్యాలో
పోయిపోయి పొలిమేర ఉయ్యాలో
మైపుతా చూసింది ఉయ్యాలో
ఆడిన మాట తప్పక ఉయ్యాలో
అడవి తాజొచ్చింది ఉయ్యాలో
బాస చేసినట్టు ఉయ్యాలో
పులిరాజు చేరింది ఉయ్యాలో
ఆవు నీతిని చూసి ఉయ్యాలో
ఆనందమాయె పులి ఉయ్యాలో
అడిగిన వేళన ఉయ్యాలో
తప్పక వచ్చితివి ఉయ్యాలో
ఇది ఏమి చిత్రమో ఉయ్యాలో
ఎన్నడూ కనలేదు ఉయ్యాలో
గంగావు నీతిని ఉయ్యాలో
పులి మెచ్చి పంపెను ఉయ్యాలో
ఆడి తప్పని ఆవు ఉయ్యాలో
తిప్పి పంపిన పులి ఉయ్యాలో
లోకాన ఈ రెండు ఉయ్యాలో
శాశ్వతమ్ముగ నిలిచె ఉయ్యాలో.

రేపల్లె వాడల్లో వలలో

రేపల్లె వాడల్లో వలలో
కృష్ణుని ఆటల్లో వలలో
ఆటలాడుకొని వలలో
ఇంటికి రాగానే వలలో
తల్లి యశోదమ్మ వలలో
కాళ్లకు నీళ్లిచ్చె వలలో
కాళ్లకు నీళ్లిచ్చె వలలో
కలియపార చూసె వలలో
చేతులకు నీళ్లిచ్చె వలలో
తేరిపార చూసె వలలో
తల్లి యశోదమ్మ వలలో
ఏమని అనుచుండె వలలో
నీ వేలి ఉంగరమూ వలలో
ఏదిరా కిష్టయ్య వలలో

పాలు పిండబోతే వలలో
పాలల్లో పడెనేమో వలలో
పట్టుబట్ట తెచ్చి వలలో
పాలన్ని వడబోసే వలలో
ఇండ్ల లేదుర కష్టా వలలో
మాయదారి కష్టా వలలో

పెరుగులమ్మ బోతే వలలో
పెరుగుల పడెనేమో వలలో
పెరుగుదుత్తలు తెచ్చి వలలో
పెరుగంత వడబోసే వలలో
ఇండ్ల లేదుర కష్టా వలలో
మాయదారి కష్టా వలలో

చల్ల చెయ్యబోతే వలలో
చల్లల్ల పడెనేమో వలలో
సైనుబట్ట తెచ్చి వలలో
చల్లంతా వడబోసే వలలో
ఇండ్ల లేదుర కష్టా వలలో
మాయదారి కష్టా వలలో

వెన్న దీయబోతే వలలో
వెన్నలో పడెనేమో వలలో
వెండి గిన్నెలు తెచ్చి వలలో
వెన్నలో వెతికిరి వలలో
ఇండ్ల లేదుర కష్టా వలలో
మాయదారి కష్టా వలలో

బట్టలుతకబోతే వలలో
బాయిల్ల పడెనేమో వలలో
బాయిల నీళ్ళన్ని వలలో
బండ్లల్ల బోయించె వలలో
ఇండ్ల లేదుర కష్టా వలలో
మాయదారి కష్టా వలలో

శెల్లలుతకబోతే వలలో
చెరువుల్లో పడెనేమో వలలో
చెరువుల నీళ్లన్ని వలలో
చెట్లకు పోయించె వలలో
ఇండ్ల లేదుర కష్టా వలలో
మాయదారి కష్టా వలలో

ఇంతలో గోపికలు వలలో
ఇంటికి చేరారు వలలో
అమ్మ యశోదమ్మ వలలో
మాకు ఇదియేమి బాధ వలలో
మీ వాడు చూడమ్మో వలలో
మహాగడుసు వాడు వలలో
ఎంత దుష్టుడమ్మ వలలో
ఎంత కొంటెవాడు వలలో
మా వాడు కాదమ్మ వలలో
మరి ఎవ్వరో గాని వలలో
మా వాడు మందల్లో వలలో
కలిసి పోయినాడు వలలో
కోమలాంగి భామ వలలో
కొబ్బరి దంచంగ వలలో
కొంగుపట్టి లాగె వలలో
కొంటె కృష్ణుడమ్మా వలలో
మా వాడు కాదమ్మ వలలో
మరి ఎవ్వరో గాని వలలో
మా వాడు మందల్లో వలలో
కలిసి పోయినాడు వలలో
కస్తూరి భామ వలలో
కలువనే పోవంగ వలలో
దారినడ్డగించె వలలో
మీ వాడు ఓయమ్మ వలలో
మా వాడు కాదమ్మ వలలో
మరి ఎవ్వరో గాని వలలో
మా వాడు మందల్లో వలలో
కలిసి పోయినాడు వలలో
పసిడి రంగు భామ వలలో
పిడకలు చేయంగా వలలో
మట్టి పెళ్లతోటి వలలో
కొట్టెనే మీ వాడు వలలో
ఎంత దుష్టుడమ్మ వలలో
ఎంత గడుసు వాడు వలలో
మా వాడు కాదమ్మ వలలో
మరి ఎవ్వరో గాని వలలో
మా వాడు మందల్లో వలలో
కలిసి పోయినాడు వలలో.

ఎంటికల దేవునికి ఉయ్యాలో

ఎందరెక్కడిదమ్మ ఉయ్యాలో
ముగ్గురే కొడుకులు ఉయ్యాలో
ముగ్గురి తోడనా ఉయ్యాలో
ఒక్కతే అక్కమ్మ ఉయ్యాలో
అక్కమ్మ నిచ్చిరి ఉయ్యాలో
మా రాజు పట్నంబు ఉయ్యాలో
పెద్దోడ పెరుమాండ్లు ఉయ్యాలో
చెల్లెను తోలుక రార ఉయ్యాలో
నడిపోడు ఉండంగ ఉయ్యాలో
నాకేమి అక్కెర ఉయ్యాలో
నడిపోడ నారాయణ ఉయ్యాలో
చెల్లెను తోలుక రార ఉయ్యాలో
చిన్నోడు ఉండంగ ఉయ్యాలో
నాకేమి అక్కెర ఉయ్యాలో
చిన్నోడ శ్రీకిష్ణ ఉయ్యాలో
చెల్లెను తీసుకు రార ఉయ్యాలో
నాయన ఉండంగ ఉయ్యాలో
నేనెంతటోడ్ని ఉయ్యాలో
నాయనా నా తండ్రి ఉయ్యాలో
బిడ్డను తీస్కరా ఉయ్యాలో
నాయిన్న పాయెనే ఉయ్యాలో
మా రాజుపట్నంబు ఉయ్యాలో
కూసుండి కోసేటి ఉయ్యాలో
కూరమల్లు దాటి ఉయ్యాలో
నిలుసుండి కోసేటి ఉయ్యాలో
నిలువు జొన్న దాటి ఉయ్యాలో
వంగంగి కోసేటి ఉయ్యాలో
వరిసేండ్లు దాటి ఉయ్యాలో
నాయనా జేరిండు ఉయ్యాలో
మా రాజు పట్నంబు ఉయ్యాలో
అక్కమ్మ ఎదురొచ్చి ఉయ్యాలో
కాళ్లకు నీళ్లిచ్చి ఉయ్యాలో
కూసుండు నాయనా ఉయ్యాలో
కుర్చీ పీటల మీద ఉయ్యాలో
నిలుసుండు నాయన ఉయ్యాలో
నిలువుటద్దం ముందు ఉయ్యాలో
పండుకో నాయనా ఉయ్యాలో
పట్టుపరుపుల మీద ఉయ్యాలో
పూజల్లు చేసేటి ఉయ్యాలో
ఓ అత్తగారు ఉయ్యాలో
మా నాన్న వచ్చిండు ఉయ్యాలో
మమ్మంపు తార ఉయ్యాలో
వస్తె వచ్చిరి గాని ఉయ్యాలో
ఏమేమి తెచ్చిండు ఉయ్యాలో
పాపనికి పట్టంగి ఉయ్యాలో
పాయిరాల కుల్ల ఉయ్యాలో
శివునికి శీటంగి ఉయ్యాలో
శీపాయి కుల్ల ఉయ్యాలో
నాకు నల్లచీర ఉయ్యాలో
నెమలి కండ్ల రవిక ఉయ్యాలో



అతనికి అగ్రమాస ఉయ్యాలో
అంగీల జోడు ఉయ్యాలో
నీకు పట్టుచీర ఉయ్యాలో
అద్దాల రవిక ఉయ్యాలో
నా కెరుక లేదమ్మ ఉయ్యాలో
మీ మామనడుగు ఉయ్యాలో
పట్టె మంచం పైన ఉయ్యాలో
పండుకున్న మామ ఉయ్యాలో
మా నాన్న వచ్చిండు ఉయ్యాలో
మమ్మంపుతార ఉయ్యాలో
వస్తె వచ్చిరి గాని ఉయ్యాలో
ఏమేమి తెచ్చిండు ఉయ్యాలో
పాపనికి పట్టంగి ఉయ్యాలో
పాలు తాగే గిన్నె ఉయ్యాలో
నీలనికి నీలంగి ఉయ్యాలో
నీళ్లు తాగె చెంబు ఉయ్యాలో
అత్తకు పట్టు చీర ఉయ్యాలో
అద్దాల రవిక ఉయ్యాలో
అతనికి అగ్రమాస ఉయ్యాలో
అంగీల జోడు ఉయ్యాలో
పట్టంచు ధోతులు ఉయ్యాలో
నీకు తెచ్చే మామ ఉయ్యాలో
నా కెరుక లేదమ్మ ఉయ్యాలో
నీ భర్తనడుగు ఉయ్యాలో
కచ్చీరు నేలేటి ఉయ్యాలో
ఓ భర్త మా రాజ ఉయ్యాలో
మా నాన్న వచ్చిండు ఉయ్యాలో
మమ్మంపుతార ఉయ్యాలో
వస్తె వచ్చిరి గాని ఉయ్యాలో
ఏమి తెచ్చిండు ఉయ్యాలో
పాపనికి పట్టంగి ఉయ్యాలో
పాయిరాల కుల్ల ఉయ్యాలో
శివునికి శీటంగి ఉయ్యాలో
శీపాయి కుల్ల ఉయ్యాలో
అత్తకు పట్టుచీర ఉయ్యాలో
అద్దాల రవిక ఉయ్యాలో
నాకు నల్లచీర ఉయ్యాలో
నెమలి కండ్ల రవిక ఉయ్యాలో
నీకు అగ్రమాస ఉయ్యాలో
అంగీల జోడు ఉయ్యాలో
పెట్టెలున్న చీరలు ఉయ్యాలో
కట్టుకోవమ్మ ఉయ్యాలో
పెట్టెలున్న సొమ్ములు ఉయ్యాలో
పెట్టుకోవమ్మ ఉయ్యాలో
పుట్టినింటికి నీవు ఉయ్యాలో
పోయి రావమ్మ ఉయ్యాలో
మెట్టినింటికి నీవు ఉయ్యాలో
శుభముగా మళ్లిరా ఉయ్యాలో.

కలగంటి మంచాన ఉయ్యాలో

కలగంటి మంచాన ఉయ్యాలో
కలగంటినే సఖియ ఉయ్యాలో
ఏమి కలగంటివే ఉయ్యాలో
యెశోదరాల ఉయ్యాలో
నిత్యంబు కలగంటి ఉయ్యాలో
నిజమేలుకుంటి ఉయ్యాలో
సత్యంబు కలగంటి ఉయ్యాలో
జగమేలుకుంటి ఉయ్యాలో
ఆదినారాయణులు ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
పార్వతీ పరమేశ్వరులు ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
మూకుట్లో ముద్ద పసుపు ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
పందిట్లో పచ్చి పసుపు ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
అరటిపండ్ల తోట ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
జామపండ్ల తోట ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
నిమ్మపండ్ల తోట ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
అరుగుమీద అద్దాలు ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో



చిత్రం: వీర శ్రీనివాస్

పీటమీద పిల్లండ్లు ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
కుచ్చన్ని ముత్యాలు ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
కుచ్చన్ని పగడాలు ఉయ్యాలో
నేగన్న కలలు ఉయ్యాలో
కలగంటి మంచాన ఉయ్యాలో
కలగంటినే సఖియ ఉయ్యాలో
ఏమి కలగంటివే ఉయ్యాలో
యెశోదరాల ఉయ్యాలో
నిత్యంబు కలగంటి ఉయ్యాలో
నిజమేలుకుంటి ఉయ్యాలో
సత్యంబు కలగంటి ఉయ్యాలో
జగమేలుకుంటి ఉయ్యాలో
ఆదినారాయణులు ఉయ్యాలో
మా అత్తమామ ఉయ్యాలో
పార్వతీ పరమేశ్వరులు ఉయ్యాలో
మా తల్లీదండ్రి ఉయ్యాలో
మూకుట్లో ముద్ద పసుపు ఉయ్యాలో
ముత్తైదువా తనము ఉయ్యాలో
పందిట్లో పచ్చి పసుపు ఉయ్యాలో
బాలింత తనము ఉయ్యాలో
అరటిపండ్ల తోట ఉయ్యాలో
అత్తగారిల్లు ఉయ్యాలో
జామపండ్ల తోట ఉయ్యాలో
తల్లిగారిల్లు ఉయ్యాలో
నిమ్మపండ్ల తోట ఉయ్యాలో
అమ్మమ్మగారిల్లు ఉయ్యాలో
అరుగుమీద అద్దాలు ఉయ్యాలో
అన్నతమ్ముండ్లు ఉయ్యాలో
పీటమీద పిల్లండ్లు ఉయ్యాలో
అక్కాచెల్లెళ్లు ఉయ్యాలో
కుచ్చన్ని ముత్యాలు ఉయ్యాలో
కొడుకులూ కోడండ్లు ఉయ్యాలో
కుచ్చన్ని పగడాలు ఉయ్యాలో
మనుమలూ మనుమరాండ్లు ఉయ్యాలో
కలగంటి మంచాన ఉయ్యాలో
కలగంటినే సఖియ ఉయ్యాలో.

సందెలక్ష్మి వచ్చు ఉయ్యాలో

సందెలక్ష్మి వచ్చు ఉయ్యాలో
చంద్రబింబం పలుకు ఉయ్యాలో
అమాలు మీదనె ఉయ్యాలో
అమరచిలకలు పలుకు ఉయ్యాలో
అమరచిలకల కింద ఉయ్యాలో
కుంకుమరోలు ఉయ్యాలో
కుంకుమరోలుకు ఉయ్యాలో
కుస్మాయి కుందెనలు ఉయ్యాలో
కుస్మాయి కుందులకు ఉయ్యాలో
చేకొని రోకళ్లు ఉయ్యాలో
చేకొని రోకళ్లకు ఉయ్యాలో
చేడలిద్దరమ్మ ఉయ్యాలో
ఆడుచూ పాడుచూ ఉయ్యాలో
దంచుచుండేవారు ఉయ్యాలో
పాట చప్పుడుకు ఉయ్యాలో
పాపాయి లేచెను ఉయ్యాలో
పడుకొని పాలిచ్చి ఉయ్యాలో
పక్క పావెట తీసె ఉయ్యాలో
కూసొని పాలిచ్చి ఉయ్యాలో
కురులు చక్కగ దిద్దె ఉయ్యాలో
ఆడుకోర పాపయ్య ఉయ్యాలో

పక్కవాడ కెళ్లి ఉయ్యాలో
పక్కవాడల ఉండె ఉయ్యాలో
పండ్లామె వచ్చినది ఉయ్యాలో
అమ్మరో ఓయమ్మ ఉయ్యాలో
పండ్లమ్మ వచ్చినయి ఉయ్యాలో
పందిటా ఉన్నయి ఉయ్యాలో
పవ్వడాల రాసులు ఉయ్యాలో
పట్కపో పాపయ్య ఉయ్యాలో
పట్టి పది దోసిల్లు ఉయ్యాలో
తీసుకో పండ్లమ్మ ఉయ్యాలో
పవ్వడాలు నేదెస్తి ఉయ్యాలో
పవ్వడాల మా ఇంట్ల ఉయ్యాలో
పత్తి జొన్నల పోలు ఉయ్యాలో
అమ్మరో ఓయమ్మ ఉయ్యాలో
వలదట పండ్లామె ఉయ్యాలో
ముంగిటా ఉన్నవీ ఉయ్యాలో
ముత్యాల రాసులు ఉయ్యాలో
మంచి మూడు దోసిళ్లు ఉయ్యాలో
తీస్కపో పాపయ్య ఉయ్యాలో
తీసుకో పండ్లమ్మ ఉయ్యాలో
ముత్యాలు నేదెస్తి ఉయ్యాలో
ముత్యాలు మా ఇంట్లో ఉయ్యాలో

మొక్కజొన్నల పోలు ఉయ్యాలో
అమ్మరో ఓయమ్మ ఉయ్యాలో
వలదట పండ్లామె ఉయ్యాలో
మూలకు ఉన్నయి ఉయ్యాలో
మూటగట్టిన వడ్లు ఉయ్యాలో
మంచి మూడు దోసిళ్లు ఉయ్యాలో
తీస్కపో పాపయ్య ఉయ్యాలో
ముడుసుకొని పండ్లామె ఉయ్యాలో
మూడు కొంగులు చాపె ఉయ్యాలో
నవ్వుతూ పండ్లామే ఉయ్యాలో
నాలుగు కొంగులు చాపె ఉయ్యాలో
పండ్లామే చీరయె ఉయ్యాలో
పట్టు చీరయ్యింది ఉయ్యాలో
పండ్లామె రవిక ఉయ్యాలో
పట్టు రవికయ్యింది ఉయ్యాలో
పండ్లామె గంప ఉయ్యాలో
బంగారు గంపాయే ఉయ్యాలో
దాని చుట్టబట్టి ఉయ్యాలో
పైడి చుట్టయ్యింది ఉయ్యాలో
ఏ తల్లి గన్నదిర ఉయ్యాలో
నిన్నురో పాపయ్య ఉయ్యాలో
మా తల్లి పార్వతి ఉయ్యాలో
మా తండ్రి శంకరుడు ఉయ్యాలో
సందెలక్ష్మి వచ్చు ఉయ్యాలో
చంద్రబింబం పలుకు ఉయ్యాలో.

మానేరు మానేరు ఉయ్యాలో

మానేరు మానేరు ఉయ్యాలో
మంచిది కస్తూరి ఉయ్యాలో
మన ఊరి రక్షణకు ఉయ్యాలో
రాజు ఎవ్వరూ ఉయ్యాలో
మన ఊరి రక్షణకు ఉయ్యాలో
రాజు దశరథుడు ఉయ్యాలో
ముత్యాల గద్దెలకు ఉయ్యాలో
దేవీ లెవ్వరు ఉయ్యాలో
ముత్యాల గద్దెలకు ఉయ్యాలో
దేవీ కౌసల్య ఉయ్యాలో
కోటి వెయ్యి గుర్రాల ఉయ్యాలో
కొడుకూ శ్రీరాములు ఉయ్యాలో
కోటి సంతతి దిద్ద ఉయ్యాలో
కోడలూ ఎవ్వరూ ఉయ్యాలో
కోటి సంతతి దిద్ద ఉయ్యాలో
కోడలూ సీతమ్మ ఉయ్యాలో
పగడాల తొట్టెలకు ఉయ్యాలో
బాలుడూ ఎవ్వరూ ఉయ్యాలో
పగడాల తొట్టెలకు ఉయ్యాలో
బాలుడూ లక్ష్మణుడు ఉయ్యాలో
బీరపు జాకిట్ల ఉయ్యాలో
బిడ్డా శాంతమ్మ ఉయ్యాలో
ఆరువేల వందనాలు ఉయ్యాలో
అల్లుడూ ఎవ్వరూ ఉయ్యాలో
ఆరు వేల వందనాలు ఉయ్యాలో
అల్లుడూ దీమంతుడు ఉయ్యాలో
మానేరు మానేరు ఉయ్యాలో
మంచిది కస్తూరి ఉయ్యాలో.

శుక్రవారం నాడు లక్ష్మి మా యింటీ కొస్తే

శుక్రవారం నాడు లక్ష్మి మా యింటి కొస్తే
కుంకుమ భరిణతో నేనెదురుకుందు
శనివారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
శనిగ పూల రవికతో నేనెదురుకుందు
ఆదివారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
ఆల్లి పూలదండతో నేనెదురుకుందు
సోమవారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
సొమ్ములు పెట్టుకుని నేనెదురుకుందు
మంగళవారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
మంగళహారతులతో నేనెదురుకుందు
బుధవారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
బుక్కాగులాలతో నేనెదురుకుందు
గురువారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
గులాబీలతో నేనెదురుకుందు
శుక్రవారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
తల్లీతండ్రితో నేనెదురుకుందు
శనివారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
మా అత్తమామలతో నేనెదురుకుందు
నీలకంఠుని రాణి ఉయ్యాలో
నిన్ను పూజింతు ఉయ్యాలో
సాంబ్రాణి ధూపము ఉయ్యాలో
శాంభవీ నీకిత్తు ఉయ్యాలో
గౌరీ నీ సన్నిధిని ఉయ్యాలో
దీపంబు నీకిత్తు ఉయ్యాలో
చారపలుకుల పప్పు ఉయ్యాలో
నారికేళంబులు ఉయ్యాలో
నాతిరో నీకిదే ఉయ్యాలో
నైవేద్యమిచ్చెద ఉయ్యాలో
శంభుని రాణి ఉయ్యాలో
తాంబూల మిచ్చెద ఉయ్యాలో
దాక్షాయి నీకు ఉయ్యాలో
దక్షిణ గైకొమ్ము ఉయ్యాలో
మానినీ చేకొమ్ము ఉయ్యాలో
మంత్రపుష్పం ఇదే ఉయ్యాలో
దేవి ప్రదక్షిణము ఉయ్యాలో
సావిత్రి దేవీ ఉయ్యాలో
అంగనా మణి నీకు ఉయ్యాలో
మంగళహారతి ఉయ్యాలో
గన్నేరు పువ్వుల ఉయ్యాలో
గౌరి నిను పూజింతు ఉయ్యాలో
గోరంట పువ్వుల ఉయ్యాలో
కోరినిను పూజింతు ఉయ్యాలో
చేమంతి పువ్వుల ఉయ్యాలో
చేరి నిను పూజింతు ఉయ్యాలో
కలువ పూలతో ఉయ్యాలో
యింపుగా పూజింతు ఉయ్యాలో
సంపెంగ పూలతో ఉయ్యాలో
యింపుగా పూజింతు ఉయ్యాలో
బంతిపూలను తెచ్చి ఉయ్యాలో
యింతి నీకర్పింతు ఉయ్యాలో
శంఖు పూలు ఉయ్యాలో
శాంకరీ నీకిత్తు ఉయ్యాలో
తంగేడు పువ్వుల ఉయ్యాలో
తల్లి నిను పూజింతు ఉయ్యాలో
పొన్న పూవుల తోటి ఉయ్యాలో
పార్వతిని పూజింతు ఉయ్యాలో
మందార పూలతో ఉయ్యాలో
మగువ నిను పూజింతు ఉయ్యాలో
మల్లెపూలు తెచ్చి ఉయ్యాలో
మా తల్లి పూజింతు ఉయ్యాలో
కాంత నీ పాదాల ఉయ్యాలో
కడిగి తరియింతును ఉయ్యాలో
అంబిక నీకిదే ఉయ్యాలో
అర్ఘ్యంబులిచ్చెదా ఉయ్యాలో
పంచామృతంచే ఉయ్యాలో
పడతిరోనిత్తు ఉయ్యాలో
జలజాక్షి పన్నీరు ఉయ్యాలో
జలకమాడుము ఉయ్యాలో
జల్తారు చీరను ఉయ్యాలో
శాంభవీ గైకొనుము ఉయ్యాలో
రాగి సొమ్ము దాల్చి ఉయ్యాలో
రంజిల్లు గౌరమ్మ ఉయ్యాలో
అందమైన మెడకు ఉయ్యాలో
అంబ నీ పాదాల ఉయ్యాలో
పునుగు జవ్వాజితో ఉయ్యాలో
పూజింతు నిన్ను ఉయ్యాలో
పసుపు కుంకుమ బెట్టి ఉయ్యాలో
పూజింతు గౌరమ్మ ఉయ్యాలో
పారిజాతంబులు ఉయ్యాలో
పార్వతి నినుకొలుతు ఉయ్యాలో
మారేడు దళముల ఉయ్యాలో
మాత నిను పూజింతు ఉయ్యాలో
ఆదివారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
మా అన్న వదినలతో నేనెదురుకుందు
సోమవారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
మా అక్కబావలతో నేనెదురుకుందు
మంగళవారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
తమ్ముడు మరదలుతో నేనెదురుకుందు
బుధవారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
బిడ్డా అల్లుళ్ళతో నేనెదురుకుందు
గురువారం నాడు లక్ష్మి మా యింటికొస్తే
మా చెల్లి మరిదితో నేనెదురుకుందు.

ధర్మపురి వేములవాడ ఉయ్యాలో

ధర్మపురి వేములవాడ ఉయ్యాలో
తపస్సు ఉన్నది ఉయ్యాలో
స్నానానికి రావయ్య ఉయ్యాలో
జడల శంకరుడ ఉయ్యాలో
ఎండియి కొప్పెర్లా ఉయ్యాలో
వేడి నీళ్లు తోడి ఉయ్యాలో
బంగారు కొప్పెర్లా ఉయ్యాలో
చన్నీళ్ళు తోడి ఉయ్యాలో
ఆ నీళ్ళు ఈ నీళ్ళు ఉయ్యాలో
జడల శంకరుడ ఉయ్యాలో
దండాన పట్టుదోతి ఉయ్యాలో
అమరి యున్నది ఉయ్యాలో
కట్టుకొని పోవయ్య ఉయ్యాలో
జడల శంకరుడ ఉయ్యాలో
ధర్మపురి వేములవాడ ఉయ్యాలో
తపస్సు ఉన్నది ఉయ్యాలో
కుంకుమ గాయల్ల ఉయ్యాలో
అమరి యున్నది ఉయ్యాలో
పెట్టుకొని పోవయ్య ఉయ్యాలో
జడల శంకరుడ ఉయ్యాలో
గందాపి గిన్నెల్లా ఉయ్యాలో
అమరి యున్నది ఉయ్యాలో
పంచుకొని పోవయ్య ఉయ్యాలో
జడల శంకరుడ ఉయ్యాలో
పస్పు తప్పుకుల్ల ఉయ్యాలో
అమరి యున్నది ఉయ్యాలో
పెట్టుకొని పోవయ్య ఉయ్యాలో
జడల శంకరుడ ఉయ్యాలో
ధర్మపురి వేములవాడ ఉయ్యాలో
తపస్సు ఉన్నది ఉయ్యాలో
ఆకుల్లా అచ్చంతాలు ఉయ్యాలో
ఆమరి యున్నది ఉయ్యాలో
పెట్టెల పన్నీరు ఉయ్యాలో
ఆమరి యున్నది ఉయ్యాలో
చల్లుకొని పోవయ్య ఉయ్యాలో
జడల శంకరుడ ఉయ్యాలో
ధర్మపురి వేములవాడ ఉయ్యాలో
తపస్సు ఉన్నది ఉయ్యాలో
స్నానానికి రావయ్య ఉయ్యాలో
జడల శంకరుడ ఉయ్యాలో.

గంగమ్మ గౌరమ్మ ఉయ్యాలో

గంగమ్మ గౌరమ్మ ఉయ్యాలో
గవ్వలాడంగ ఉయ్యాలో
గవ్వలు ఆడితే ఉయ్యాలో
గౌరమ్మ గెలిచింది ఉయ్యాలో
వీరన్న బావిలో ఉయ్యాలో
యిన్నైన లేవు ఉయ్యాలో
మల్లన్న బావిల ఉయ్యాలో
మానెడైన లేవు ఉయ్యాలో
సోమన్న బావిల ఉయ్యాలో
సోలెడైన లేవు ఉయ్యాలో
సల్లకావళ్లొచ్చె ఉయ్యాలో
స్నానం చెయ్యి గౌరి ఉయ్యాలో
నేతి కావళ్లొచ్చె ఉయ్యాలో
స్నానం చెయ్యి గౌరి ఉయ్యాలో
పెరుగు కావళ్ళొచ్చె ఉయ్యాలో
స్నానం చెయ్యి గౌరి ఉయ్యాలో
గంగవద్దకు ఉయ్యాలో
గౌరి పోయింది ఉయ్యాలో
కొడుకు యీరన్నను ఉయ్యాలో
నీ కిస్త గంగ ఉయ్యాలో
నీ కొడుకు అయితే ఉయ్యాలో
నాకు కాడాయేమి ఉయ్యాలో
కోడలు భద్రకాళిను ఉయ్యాలో
నీ కిస్తినే గంగ ఉయ్యాలో
నీకు కోడలైతే ఉయ్యాలో
నాకు కాదయేమి ఉయ్యాలో
నేను పెట్టె సొమ్ములు ఉయ్యాలో
నీ కిస్త గంగ ఉయ్యాలో
నీకు సొమ్ములుంటె ఉయ్యాలో
నాకు లేవా ఏమి ఉయ్యాలో
నేను తొడిగిన రవికె ఉయ్యాలో
నీకు యిస్త గంగ ఉయ్యాలో
నీకు రవికెలుంటె ఉయ్యాలో
నాకు లేవా ఏమి ఉయ్యాలో
నా ప్రాణనాథుని ఉయ్యాలో
నీ కిస్త గంగ ఉయ్యాలో
అప్పుడా గంగమ్మ ఉయ్యాలో
చెంగున ఎగిరెను ఉయ్యాలో
బుగబుగ గంగమ్మ ఉయ్యాలో
బుడగలై పారె ఉయ్యాలో
గడగడ గంగమ్మ ఉయ్యాలో
కాల్వలై పారింది ఉయ్యాలో
అప్పుడు గంగమ్మ ఉయ్యాలో
స్నానాలాడెను ఉయ్యాలో.

తొమ్మిది రోజులు ఉయ్యాలో

తొమ్మిది రోజులు ఉయ్యాలో
నమ్మిక తోడుతో ఉయ్యాలో
అలరి గుమ్మడి పూలు ఉయ్యాలో
అరుగులు వేయించి ఉయ్యాలో
గోరింట పూలతో ఉయ్యాలో
గోడలు పెట్టించి ఉయ్యాలో
తామర పూలతో ఉయ్యాలో
ద్వారాలు పెట్టించి ఉయ్యాలో
మొగిలి పూలతోను ఉయ్యాలో
మొగురాలు ఎక్కించి ఉయ్యాలో
వాయిలి పూలతో ఉయ్యాలో
వాసాలు చేయించి ఉయ్యాలో
పొన్న పూలతోను ఉయ్యాలో
యిల్లును కప్పించి ఉయ్యాలో
పసుపు ముద్దను చేసి ఉయ్యాలో
తోరణాలు కట్టించి ఉయ్యాలో
దోసపూలతోను ఉయ్యాలో
గౌరమ్మను నిలిపిరి ఉయ్యాలో
చేమంతి పూలతోను ఉయ్యాలో
చెలియను పూజింతురు ఉయ్యాలో
సుందరాంగులెల్ల ఉయ్యాలో
చుట్టూతా తిరిగిరి ఉయ్యాలో
ఆటలు ఆడిరి ఉయ్యాలో
పాటలు పాడిరి ఉయ్యాలో
ఆటపాటలు చూసి ఉయ్యాలో
ఆనందమొందిరి ఉయ్యాలో

గౌరమ్మ వరమిచ్చె ఉయ్యాలో
కాంతలందరికి ఉయ్యాలో
ఆడిన వారికి ఉయ్యాలో
ఆరోగ్యము కల్గు ఉయ్యాలో
పాడిన వారికి ఉయ్యాలో
పాడిపంటలు కల్గు ఉయ్యాలో
విన్నట్టి వారికి ఉయ్యాలో
విష్ణుపథము కల్గు ఉయ్యాలో.

ఇద్దరక్క చెల్లెండ్లు ఉయ్యాలో



చిత్రం: వీర శ్రీనివాస్

ఇద్దరక్క చెల్లెండ్లు ఉయ్యాలో
ఒకదారి నడువంగ ఉయ్యాలో
అక్కకు దొరికింది ఉయ్యాలో
కుచ్చుల దండ ఉయ్యాలో
అక్క నీకెక్కడిదె ఉయ్యాలో
ఈ కుచ్చులదండ ఉయ్యాలో
కూడెల్లి మల్లన్న ఉయ్యాల్లో
పంపిన దండ ఉయ్యాలో
పర్వతాల మల్లన్న ఉయ్యాలో
పంపిన దండ ఉయ్యాలో
వేములవాడ రాజన్న ఉయ్యాలో
వేసిన దండ ఉయ్యాలో
వేములవాడ రాజన్న ఉయ్యాలో
ఎక్కడుంటాడో ఉయ్యాలో
గుండంలో స్నానమాడి ఉయ్యాలో
గుళ్లె ఉంటాడు ఉయ్యాలో
పేదరాసి పెద్దమ్మ ఉయ్యాలో
చిన్న కోడలిని ఉయ్యాలో
చిన్న కోడలు వయితె ఉయ్యాలో
ఎందుకొచ్చినావు ఉయ్యాలో
సంతానము లేక ఉయ్యాలో
వచ్చినాను స్వామి ఉయ్యాలో
ఇచ్చెటోడు ఈశ్వరుడు ఉయ్యాలో
రాసేది బ్రహ్మ ఉయ్యాలో
శివుని దగ్గరకు పోయి ఉయ్యాలో
చిట్టి రాయించి ఉయ్యాలో
చిట్టిల ఉన్నడే ఉయ్యాలో
నా చిన్ని బాలుడు ఉయ్యాలో
నా చిన్ని బాలునికి ఉయ్యాలో
పాలు లేవాయే ఉయ్యాలో
వసుదేవుడిచ్చిండు ఉయ్యాలో
ఈ వరద కాలువ ఉయ్యాలో
పరమాత్ముడిచ్చిండు ఉయ్యాలో
పాడి ఆవుల మంద ఉయ్యాలో.

అక్కడ ఇక్కడ మెరిసె ఉయ్యాలో

అక్కడ ఇక్కడ మెరిసె ఉయ్యాలో
గుండంల మెరిసె ఉయ్యాలో
గుండంల నీళ్లన్ని ఉయ్యాలో
కుంకుమ లాయె ఉయ్యాలో
కుంకుమలను తోడించి ఉయ్యాలో
కుప్పలు వేసె ఉయ్యాలో
రాలిన కుంకుమ ఉయ్యాలో
రచ్చలె కట్టించె ఉయ్యాలో
మిగిలిన కుంకుమ ఉయ్యాలో
మిద్దెలె కట్టించె ఉయ్యాలో
మిద్దెలో ఉన్నాడు ఉయ్యాలో
ముద్దుల వీరన్న ఉయ్యాలో
ముద్దుల వీరన్నకు ఉయ్యాలో
ఏమేమీ సొమ్ములు ఉయ్యాలో
కందికాయ బొబ్బెర్లు ఉయ్యాలో
కాళ్లకు కడియాలు ఉయ్యాలో
శనిగకాయ బొబ్బెర్లు ఉయ్యాలో
నూటొక్క సొమ్ము ఉయ్యాలో
నుకాయ బొబ్బెర్లు ఉయ్యాలో
నూటొక్క సొమ్ము ఉయ్యాలో
పెసరికాయ బొబ్బెర్లు ఉయ్యాలో
పెయినిండ సొమ్ము ఉయ్యాలో
అన్ని సొమ్ములు పెట్టుకొని ఉయ్యాలో
అద్దంల నీలమ్మ ఉయ్యాలో
అద్దంల నీలమ్మ ఉయ్యాలో
నీ మొగడేడమ్మ ఉయ్యాలో
కాశ అస్తం పోయిండు ఉయ్యాలో
కాశైనాడు ఉయ్యాలో
రాయస్తం బోయిండు ఉయ్యాలో
రాయైనాడు ఉయ్యాలో
దేవస్తం బోయిండు ఉయ్యాలో
దేవుడైనాడు ఉయ్యాలో.

తల్లికి తండ్రికి ఉయ్యాలో

తల్లికి తండ్రికి ఉయ్యాలో
ఒక్కడే శ్రవనుడు ఉయ్యాలో
కానరాని తల్లితండ్రి ఉయ్యాలో
యాత్రలు కోరితిరి ఉయ్యాలో
దిక్కు దిక్కుల దిరిగి ఉయ్యాలో
తిరుపాలీ వాయె ఉయ్యాలో
అష్టదిక్కుల దిరిగి ఉయ్యాలో
అయోధ్య చేరె ఉయ్యాలో
అయోధ్య లోపల ఉయ్యాలో
ఆ మర్రి మాను ఉయ్యాలో
మర్రి ఊడలాకు ఉయ్యాలో
కావాడీ గట్టి ఉయ్యాలో
నా చిన్ని కుమార ఉయ్యాలో
ఒక పూరీ భక్త ఉయ్యాలో
దప్పులైతున్నయీ ఉయ్యాలో
ఉదకాలూ తేర ఉయ్యాలో
సిలుకాల బుర్రకాయె ఉయ్యాలో
చేతా పట్టుకొని ఉయ్యాలో
చెట్టుమీద వాల్నై ఉయ్యాలో
రెండూ కొంగలూ ఉయ్యాలో
కొంగలా లేవకొట్టి ఉయ్యాలో
తర్లే భక్తుడూ ఉయ్యాలో
వాలెనమ్మ అయోధ్య ఉయ్యాలో
గుండాల మీద ఉయ్యాలో
గుండంల బుర్రకాయె ఉయ్యాలో
బుడ బుడనా ముంచె ఉయ్యాలో
మాటు బెట్టినడమ్మ ఉయ్యాలో
మాయా దశరథుడు ఉయ్యాలో
పులి అని భ్రమపడి ఉయ్యాలో
విల్లు ఎక్కుబెట్టి ఉయ్యాలో
బాణమ్ము సంధించి ఉయ్యాలో
భక్తుణ్ణి చంపె ఉయ్యాలో
హరియని భక్తుడు ఉయ్యాలో
అడ్డమ్ము పడె ఉయ్యాలో
ఆడి తప్పని వాడు ఉయ్యాలో
దశరథా రాజు ఉయ్యాలో
పలికి బొంకని వాడు ఉయ్యాలో
కోదండారాజు ఉయ్యాలో
ఇయ్యాల్ల ఈ దినము ఉయ్యాలో
అపరాత్రీ వేళ ఉయ్యాలో
హరియన్న వారెవరు ఉయ్యాలో
గడియా లోపల ఉయ్యాలో
ఆడి తప్పని వాడు ఉయ్యాలో
దశరథా రాజు ఉయ్యాలో
జాము గడిచిపోయె ఉయ్యాలో
కొడుకు రాకపాయె ఉయ్యాలో
రేయి గడిచిపాయె ఉయ్యాలో
శ్రవనుడు లేడాయె ఉయ్యాలో
వృద్ధ తల్లిదండ్రులు ఉయ్యాలో
విషయమ్ము నెరిగిరి ఉయ్యాలో
కొడుకు లేడని తెలిసి ఉయ్యాలో
విలవిల విలపించె ఉయ్యాలో
అయ్యో దశరథరాజ ఉయ్యాలో
ఎంతపని చేసితివి ఉయ్యాలో
నీవును మావలె ఉయ్యాలో
కొడుకునెడ బాసెదవు ఉయ్యాలో
అగ్రహమ్ము తోడ ఉయ్యాలో
శపియించె వృద్ధులు ఉయ్యాలో
శోకమున మునిగెను ఉయ్యాలో
దశరథ మారాజు ఉయ్యాలో
బాధతో వెనుతిరిగి ఉయ్యాలో
అయోధ్యకు ఏగె ఉయ్యాలో

చిక్కుడు ఆకుల్ల ఉయ్యాలో

చిక్కుడు ఆకుల్ల ఉయ్యాలో
సద్దులు కట్టుకొని ఉయ్యాలో
సిరిపురం నేనుబోతి ఉయ్యాలో
చుట్టాలచూడ ఉయ్యాలో
అక్కడెవరున్నారె ఉయ్యాలో
అంభోయాతాక్కి ఉయ్యాలో
మా అన్నదమ్ములు ఉయ్యాలో
మాకును మావాళ్ళు ఉయ్యాలో
మముగన్న తండ్రికి ఉయ్యాలో
బావలు మరుదులు ఉయ్యాలో
బావ మరుదులు కూడి ఉయ్యాలో
బావి తోడించిరి ఉయ్యాలో
బావిలో ఉన్నాది ఉయ్యాలో
బంగారు బిందె ఉయ్యాలో
బిందెలో ఉన్నాది ఉయ్యాలో
వీరన్నశావ ఉయ్యాలో
శావలో ఉన్నాది ఉయ్యాలో
సన్నపు మంచము ఉయ్యాలో
దానిమీద పడుకున్నా ఉయ్యాలో
జాణపెద్ద వదినె ఉయ్యాలో
కొబ్బరి తిన్నాది ఉయ్యాలో
దబ్బున పన్నాది ఉయ్యాలో
కొబ్బరీ కుడకల్లా ఉయ్యాలో
కొట్టి లేపరయ్యా ఉయ్యాలో
కొట్టిన లేవదే ఉయ్యాలో
కలవారి బిడ్డ ఉయ్యాలో
దొడ్డు దొడ్డు ముత్యాలు ఉయ్యాలో
దొలిపి లేపుండ్రి ఉయ్యాలో
సన్నాసన్నా ముత్యాలు ఉయ్యాలో
చల్లి లేపుండ్రి ఉయ్యాలో

సీతమ్మ జాడకై ఉయ్యాలో

సీతమ్మ జాడకై ఉయ్యాలో
వెతుకుచుండెను ఉయ్యాలో
హనుమంతు ఉయ్యాలో
గాజు స్తంభాలతో ఉయ్యాలో
ఘనమైన ఆ మేడ ఉయ్యాలో
పగిడి కుందనముతో ఉయ్యాలో
బరిగినా యా నగరి ఉయ్యాలో
నిలువుటద్దాలతో ఉయ్యాలో
హెచ్చైన ఆ గృహము ఉయ్యాలో
ఎక్కడా చూచినా ఉయ్యాలో
అందమౌ ప్రతిమలూ ఉయ్యాలో
గోడలా చిత్తారు ఉయ్యాలో
ఘనమైన చిత్రంబు ఉయ్యాలో
నిగ నిగ మెరిసేటి ఉయ్యాలో
నీలంపు జ్యోతులూ ఉయ్యాలో
జలతారు వస్త్రములు ఉయ్యాలు
జగజగా మెరయునూ ఉయ్యాలో
అత్తరూ పన్నీరు ఉయ్యాలో
ఆ మేడకూ మగువ ఉయ్యాలో
ఏడు దర్వాజలూ ఉయ్యాలో
హనుమంతుడు దాటి ఉయ్యాలో
మధ్య రంగములోన ఉయ్యాలో
మణికాంతులూ మెరయ ఉయ్యాలో
బంగారు పల్లకిలో ఉయ్యాలో
భామలతో కూడి ఉయ్యాలో
అలసి నిద్రపోయే ఉయ్యాలో
ఆ రావణ బ్రహ్మ ఉయ్యాలో
పొడచూసి హనుమంతు ఉయ్యాలో
పడదన్నుదూ ననుచూ ఉయ్యాలో
పండ్లు పటపట గొరికి ఉయ్యాలో
రద్ది చేసున లేచె ఉయ్యాలో
వేలకొలదీ స్త్రీలు ఉయ్యాలో
వీణలూ వాయించ ఉయ్యాలో
ఒరిగె నిదురా చేత ఉయ్యాలో
కోటి కాంతలను ఉయ్యాలో
చూచెను హనుమంతు ఉయ్యాలో
ఎక్కడా దాచిండో ఉయ్యాలో
యాడాడ పొడజూతు ఉయ్యాలో
వెళ్ళెనూ హనుమంతు ఉయ్యాలో
వేగవీధికి అపుడు ఉయ్యాలో
శృంగార వనమూకు ఉయ్యాలో
చేరెనూ హనుమంతు ఉయ్యాలో
ఎక్కడో సీతమ్మ ఉయ్యాలో
వెతుకుచూ వెళ్లెనూ ఉయ్యాలో
అశోక వనమందు ఉయ్యాలో
కనిపించె ఆ తల్లి ఉయ్యాలో
అమ్మను చూడగనె ఉయ్యాలో
హనుమ సంతోషించె ఉయ్యాలో
ఆనందమొందియు ఉయ్యాలో
సీత చెంతన చేరె ఉయ్యాలో.

మల్లె తోట్లా ఉన్నా ఉయ్యాలో

మల్లె తోట్లా ఉన్నా ఉయ్యాలో
ఓ మామ గారు ఉయ్యాలో
ఈ పువ్వు పేరేమి ఉయ్యాలో
సెప్పరాదూ మామ ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
నాకు దెలువబోదే ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
మీ అత్తా నడుగే ఉయ్యాలో
వంట శాలలున్నా ఉయ్యాలో
ఓయత్తా గారు ఉయ్యాలో
ఈ పువ్వు పేరేమి ఉయ్యాలో
సెప్పరాదూ అత్త ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
నాకు దెలువాబోదె ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
మీ బావనడుగే ఉయ్యాలో
భారతమ్ము చదివేటి ఉయ్యాలో
బావ పెద్ద బావ ఉయ్యాలో
ఈ పువ్వు పేరేమి ఉయ్యాలో
సెప్పరాదూ బావ ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
నాకు దెలువాబోదే ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
మీ అక్కానడుగే ఉయ్యాలో
తోట కూరేరేటి ఉయ్యాలో
సాటియారాల ఉయ్యాలో
ఈ పువ్వు పేరేమి ఉయ్యాలో
సెప్పరాదూ అక్కా ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
నాకు దెలువాబోదే ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమి ఉయ్యాలో
ఆడబిడ్డ నడుగే ఉయ్యాలో
కడపలు గడిగేటి ఉయ్యాలో
కాసాడి బిడ్డా ఉయ్యాలో
ఈ పువ్వు పేరేమి ఉయ్యాలో
సెప్పరాదూ వదిన ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
నాకు దెలువబోదే ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
మాయన్నా నడుగే ఉయ్యాలో
మల్లె తోట్లా ఉన్నా ఉయ్యాలో
ఓ మరిది గారు ఉయ్యాలో
ఈ పువ్వు పేరేమో ఉయ్యాలో
సెప్పరాదూ మరిది ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
నాకు దెలువాబోదూ ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
మా అన్నానడుగూ ఉయ్యాలో
మోటల్లు గొట్టేది ఉయ్యాలో
ఓ మొగిలి రాజా ఉయ్యాలో
ఈ పువ్వు పేరేమి ఉయ్యాలో
సెప్పరాదూ రాజా ఉయ్యాలో
గంపల్ల పూలన్నీ ఉయ్యాలో
ఘుమఘుమాలాయే ఉయ్యాలో
గంపకింది సుట్టబుట్టా ఉయ్యాలో
మాణిక్యమాయే ఉయ్యాలో
ఆ పువ్వు పేరేమో ఉయ్యాలో
ఆది పత్తీ పువ్వు ఉయ్యాలో.

పొదల పొదల గట్ల నడుమ



చిత్రం: కాపు రాజయ్య

పొదల పొదల గట్ల నడుమ నాగమల్లె దారిలో
పొడిసొచ్చె చందమామ నాగమల్లె దారిలో ||2||
(పొదల పొదల గట్ల నడుమ ||3||)
పొదల పొదల గట్ల నడుమ నాగమల్లె దారిలో
పొడిసొచ్చె చందమామ నాగమల్లె దారిలో ||2||
పెద్ద పెద్ద గట్ల నడుమ నాగమల్లె దారిలో
నాకు పెద్ద దండ దొరికె నాగమల్లె దారిలో ||2||
(పెద్ద పెద్ద గట్ల నడుమ ||3||)
నీకు మామ నాకు మామ నాగమల్లె దారిలో
లోకానికి చందమామ నాగమల్లె దారిలో ||2||
(నీకు మామ నాకు మామ ||3||)
చిన్న చిన్న గట్ల నడుమ నాగమల్లె దారిలో
నాకు చిన్న దండ దొరికె నాగమల్లె దారిలో ||2||
(చిన్న చిన్న గట్ల నడుమ ||3||)
నీకు మామ నాకు మామ నాగమల్లె దారిలో
లోకానికి చందమామ నాగమల్లె దారిలో ||2||
(నీకు మామ నాకు మామ ||3||)
పచ్చ పచ్చ గట్ల నడుమ నాగమల్లె దారిలో
పచ్చపూల దండ దొరికె నాగమల్లె దారిలో ||2||
(పచ్చ పచ్చ గట్ల నడుమ ||3||)
నీకు మామ నాకు మామ నాగమల్లె దారిలో
లోకానికి చందమామ నాగమల్లె దారిలో ||2||
(నీకు మామ నాకు మామ ||3||)
ఎర్ర ఎర్ర గట్ల నడుమ నాగమల్లె దారిలో
ఎర్ర పూల దండ దొరికె నాగమల్లె దారిలో ||2||
(ఎర్ర ఎర్ర గట్ల నడుమ ||3||)
నీకు మామ నాకు మామ నాగమల్లె దారిలో
లోకానికి చందమామ నాగమల్లె దారిలో ||2||
(నీకు మామ నాకు మామ ||3||)
కొండగట్టు గట్ల నడుమ నాగమల్లె దారిలో
కోటొక్క పూలదండ నాగమల్లె దారిలో ||2||
(కొండగట్టు గట్ల నడుమ ||3||)
కొండగట్టు అంజన్న నాగమల్లె దారిలో
కొలిసి నీకు దండలోయి నాగమల్లె దారిలో ||2||
(కొండగట్టు అంజన్న ||3||)
పొదల పొదల గట్ల నడుమ నాగమల్లె దారిలో
పొడిసొచ్చె చందమామ నాగమల్లె దారిలో ||2||
(పొదల పొదల గట్ల నడుమ ||3||)
పొదల పొదల గట్ల నడుమ నాగమల్లె దారిలో.

పల్లెల్లో బతుకమ్మ నాగమల్లెలో

పల్లెల్లో బతుకమ్మ నాగమల్లెలో
పువ్వయ్యి పూసింది తీగమల్లెలో ||2||
పల్లెల్లో బతుకమ్మ నాగమల్లెలో
పువ్వయ్యి పూసింది తీగమల్లెలో ||3|| 'పల్లెల్లో'
పట్నంల బతుకమ్మ నాగమల్లెలో
పండూగ చేసింది తీగమల్లెలో ||2||
పట్నంల బతుకమ్మ నాగమల్లెలో
పండూగ చేసింది తీగమల్లెలో ||3|| 'పట్నంల'
బాదల్ల బతుకమ్మ నాగమల్లెలో
బందుపై నిలిచింది తీగమల్లెలో ||2||
బాదల్ల బతుకమ్మ నాగమల్లెలో
బందుపై నిలిచింది తీగమల్లెలో ||3|| 'బాదల్ల'
కష్టాల్లో బతుకమ్మ నాగమల్లెలో
కన్నీరు తుడిచింది తీగమల్లెలో ||2||
కష్టాల్లో బతుకమ్మ నాగమల్లెలో
కన్నీరు తుడిచింది తీగమల్లెలో ||3|| 'కష్టాల్లో'
తంగేడు పువ్వుల్లో నాగమల్లెలో
తల్లి నిను కొలుద్దుము తీగమల్లెలో ||2||
తంగేడు పువ్వుల్లో నాగమల్లెలో
తల్లి నిను కొలుద్దుము తీగమల్లెలో ||3|| 'తంగేడు'

తంగేడు పువ్వుల్ల చందమామ

తంగేడు పువ్వుల్ల చందమామ
మళ్లీ ఎప్పుడొస్తావు చందమామ
గునుగై పువ్వుల్ల చందమామ
బతుకమ్మ పోతుంది చందమామ
పోతే పోతివి గానీ చందమామ
మళ్లీ ఎప్పుడొస్తావు చందమామ
ఏడాది కోసారి చందమామ
ఆడుకుంటూ వస్తా చందమామ
టీరాయి పువ్వుల్లా చందమామ
మళ్లీ ఎప్పుడొస్తావు చందమామ
ముత్యాల పువ్వుల్లా చందమామ
బతుకమ్మ పోతుంది చందమామ
పోతే పోతివి గానీ చందమామ
మళ్లీ ఎప్పుడొస్తావు చందమామ
ఏడాది కోసారి చందమామ
ఆడుకుంటూ వస్తా చందమామ
తోక బంతి పువ్వుల్లా చందమామ
మళ్లీ ఎప్పుడొస్తావు చందమామ
కట్లాయి పువ్వుల్లా చందమామ
బతుకమ్మ పోతుంది చందమామ
పోతే పోతివి గానీ చందమామ
మళ్లీ ఎప్పుడొస్తావు చందమామ
ఏడాది కోసారి చందమామ
ఆడుకుంటూ వస్తా చందమామ
రుద్రాక్ష పువ్వుల్లా చందమామ
మళ్లీ ఎప్పుడొస్తావు చందమామ
గోరంట పువ్వుల్లా చందమామ
బతుకమ్మ పోతుంది చందమామ.

కొండ కొండల నడుమ ఉయ్యాలో

కొండ కొండల నడుమ ఉయ్యాలో
కొండల్లా నడుమ ఉయ్యాలో
సీతమ్మ కన్నదీ ఉయ్యాలో
ఇద్దరే కవలలు ఉయ్యాలో
ఏడవకురా లవ్వయ్య ఉయ్యాలో
ఏడవకురా కుశల ఉయ్యాలో
ఏడిస్తే నిన్నెవరు ఉయ్యాలో
ఎత్తుకునే వారు ఉయ్యాలో
పుట్టకూసము తెచ్చు ఉయ్యాలో
పులిగోర్లు తెచ్చు ఉయ్యాలో
నానమ్మ కౌసల్య ఉయ్యాలో
వచ్చె వూర్కుండు ఉయ్యాలో
ఏడవకురా లవ్వయ్య ఉయ్యాలో
ఏడవకురా కుశల ఉయ్యాలో
ఏడిస్తే నిన్నెవరు ఉయ్యాలో
ఎత్తుకునే వారు ఉయ్యాలో
మెడ గొలుసులూ తెచ్చు ఉయ్యాలో
ఉంగరం దెచ్చు ఉయ్యాలో
మేనత్త శాంతమ్మ ఉయ్యాలో
వచ్చె వూర్కుండు ఉయ్యాలో
ఏడవకురా లవ్వయ్య ఉయ్యాలో
ఏడవకురా కుశల ఉయ్యాలో
ఏడిస్తే నిన్నెవరు ఉయ్యాలో
ఎత్తుకునే వారు ఉయ్యాలో
ఉగ్గు గిన్నెలు దెచ్చు ఉయ్యాలో
ఉయ్యాలలూ దెచ్చు ఉయ్యాలో
పినతల్లి ఊర్మిళా ఉయ్యాలో
వచ్చేను వూర్కుండు ఉయ్యాలో
ఏడవకురా లవ్వయ్య ఉయ్యాలో
ఏడవకురా కుశల ఉయ్యాలో
ఏడిస్తే నిన్నెవరు ఉయ్యాలో
ఎత్తుకునే వారు ఉయ్యాలో
విద్యాబుద్ధులు నేర్పు ఉయ్యాలో
విల్లంబులూ దెచ్చు ఉయ్యాలో
పినతండ్రి లక్ష్మణుడు ఉయ్యాలో
వచ్చేను వూర్కుండు ఉయ్యాలో
ఏడవకురా లవ్వయ్య ఉయ్యాలో
ఏడవకురా కుశల ఉయ్యాలో
ఏడిస్తే నిన్నెవరు ఉయ్యాలో-
ఎత్తుకునే వారు ఉయ్యాలో
ఎల్లగుర్రముదెచ్చు ఉయ్యాలో
ఏలే రాజ్యమిచ్చు ఉయ్యాలో
మీ తండ్రి రఘురాము ఉయ్యాలో
వచ్చేను వూర్కుండు ఉయ్యాలో.


చిత్రం: బీర శ్రీనివాస్

కట్టమీద రెండు ఉయ్యాలో

కట్టమీద రెండు ఉయ్యాలో
కరి వేపచెట్లు ఉయ్యాలో
గాలి వానకవి ఉయ్యాలో
కొమ్మలల్లాడె ఉయ్యాలో
చెట్లకు మా తల్లి ఉయ్యాలో
చెయ్యెత్తి మొక్కె ఉయ్యాలో
నందులకు నీళ్ళు పోసి ఉయ్యాలో
నరుకు మొక్కె ఉయ్యాలో
కొమ్మలకు మా తల్లి ఉయ్యాలో
కొంగు ఒడ్డినాది ఉయ్యాలో
కొంగులో పడ్డవి ఉయ్యాలో
కోటొక్క మొగ్గ ఉయ్యాలో
మొక్కిన చేతులు ఉయ్యాలో
మొగిలి రేకులు ఉయ్యాలో
వంగిన నడుములు ఉయ్యాలో
టుంగుటుయ్యాల ఉయ్యాలో
రామలక్ష్మణుల పెండ్లి ఉయ్యాలో
లగ్గమెల్లుండి ఉయ్యాలో
దంచరే జనులార ఉయ్యాలో
సన్నసారి వడ్లు ఉయ్యాలో
దంచిన దంగవి ఉయ్యాలో
సన్నసారి వడ్లు ఉయ్యాలో
వంచిన వంగరె ఉయ్యాలో
అమ్మ నీ కోడండ్లు ఉయ్యాలో
అమ్మ నీ కోడండ్లకు ఉయ్యాలో
ఏమని చెప్పితివె ఉయ్యాలో
ముగ్గురున్న చోట ఉయ్యాలో
ముచ్చట్లాడకుమన్న ఉయ్యాలో
నలుగురున్న చోట ఉయ్యాలో
నగుబాటు కాకుమన్న ఉయ్యాలో.

చింతాకు పాపేట ఉయ్యాలో

చింతాకు పాపేట ఉయ్యాలో
తీసేది ఎవరమ్మ ఉయ్యాలో
సిర్గపురి దుర్గాలు ఉయ్యాలో
ఏలేది ఎవరమ్మ ఉయ్యాలో
దొడ్డ దొడ్డ ముత్యాలు ఉయ్యాలో
కుచ్చేది ఎవరమ్మ ఉయ్యాలో
సన్న సన్న ముత్యాలు ఉయ్యాలో
కుచ్చింది ఎవరమ్మ ఉయ్యాలో
సభ్యులందరితోని ఉయ్యాలో
మెదిలింది ఎవరమ్మ ఉయ్యాలో
అరుగుమీది అద్దము ఉయ్యాలో
చూసేది ఎవరమ్మ ఉయ్యాలో
వందనాలతోని ఉయ్యాలో
వచ్చేది ఎవరమ్మ ఉయ్యాలో
ర్యాలాకు రవికలు ఉయ్యాలో
తొడిగేది ఎవరమ్మ ఉయ్యాలో
రామ పరిపాలన ఉయ్యాలో
చేసేది ఎవరమ్మ ఉయ్యాలో
చింతాకు పాపేట ఉయ్యాలో
తీసే మా తల్లి ఉయ్యాలో
సిర్గపురి దుర్గాలు ఉయ్యాలో
ఏలిందు మా తండ్రి ఉయ్యాలో
దొడ్డు దొడ్డు ముత్యాలు ఉయ్యాలో
కుచ్చే మా అక్క ఉయ్యాలో
దొడ్డవారి ఇండ్లలో ఉయ్యాలో
పెరిగే మా బావ ఉయ్యాలో
సన్న సన్న ముత్యాలు ఉయ్యాలో
కుచ్చె మా చెల్లెమ్మ ఉయ్యాలో
సభ్యులందరితోని ఉయ్యాలో
మెదిలే మా మరిది ఉయ్యాలో
అరుగుమీద అద్దము ఉయ్యాలో
చూసే అన్నయ్య ఉయ్యాలో
వందనాలతోని ఉయ్యాలో
వచ్చే వదినమ్మ ఉయ్యాలో
ర్యాలాకు రవికెలు ఉయ్యాలో
తొడిగేది నేను ఉయ్యాలో
రామ పరిపాలన ఉయ్యాలో
చేసేను నా భర్త ఉయ్యాలో
నా పేరు జానకి ఉయ్యాలో
నా భర్త రాఘువులు ఉయ్యాలో.

హిమవంతునింట పుట్టే ఉయ్యాలో

హిమవంతునింట పుట్టె ఉయ్యాలో
హిమవంతు నింట పెరిగి ఉయ్యాలో
విదియ పోయి తదియ నాడు ఉయ్యాలో
కాంతలంత గూడి ఉయ్యాలో
గన్నేరు కొమ్మలు తెచ్చి ఉయ్యాలో
గౌరి పూజలు చేసి ఉయ్యాలో
వత్తి పొత్తులు పెట్టి ఉయ్యాలో
ఒడి బియ్యము పోసి ఉయ్యాలో
ఒప్పయిన సద్దులు కట్టి ఉయ్యాలో
శంభునికప్పగించి ఉయ్యాలో
మాయమ్మ లక్ష్మీదేవి ఉయ్యాలో
పోయి రావమ్మ ఉయ్యాలో
అత్తవాడలకు ఉయ్యాలో
పోయిరా గౌరమ్మ ఉయ్యాలో
చీరలు కొదువనమ్మ ఉయ్యాలో
సారెలు కొదువనమ్మ ఉయ్యాలో
ఆరు నెలలున్నది ఉయ్యాలో
సంక్రాంతి పండుగ ఉయ్యాలో
పండుగ నాటికి ఉయ్యాలో
నిన్ను తోలుకవస్తా ఉయ్యాలో
కూర్చుండ పీటేస్త ఉయ్యాలో
కుదుర్ల దొంతులేస్త ఉయ్యాలో
ఆడేటి దొంతులిస్తా ఉయ్యాలో
అపరంజి మొంటెలిస్త ఉయ్యాలో
మల్లె మొగ్గల చీరిస్త ఉయ్యాలో
అద్దాల రవికిస్త ఉయ్యాలో
నీకు తగ్గ సొమ్ములిస్త ఉయ్యాలో
గంధము గిన్నె ఇస్త ఉయ్యాలో
నీలాల కమ్మలిస్త ఉయ్యాలో
నిలువుటద్దమిస్త ఉయ్యాలో
సిరిగల గొలుసులిస్త ఉయ్యాలో
ఏలె రాజ్యాలిస్త ఉయ్యాలో
ఎక్కె అందలాలు ఇస్త ఉయ్యాలో
పట్టుపు టేనుగునిస్త ఉయ్యాలో
పదినూర్ల రూకలిస్త ఉయ్యాలో
పంచ కల్యాణి నిస్త ఉయ్యాలో
మాయమ్మ శ్రీలక్ష్మి ఉయ్యాలో
పోయి రావమ్మ ఉయ్యాలో
పోయిరా గౌరమ్మ ఉయ్యాలో
మళ్ళీ రావమ్మ ఉయ్యాలో.

నల్గురు చెల్లెళ్ళ నుయ్యాలో

నల్గురు చెల్లెళ్ళ నుయ్యాలో
ఒక్కొరికిస్తె ఉయ్యాలో
ఒక్కడే మాయన్న ఉయ్యాలో
ఏడుగురు చెల్లెళ్ళు ఉయ్యాలో
ఏరెనే గుల్లలు ఉయ్యాలో
నల్గురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో
అక్కచెల్లెళ్ళైతె ఉయ్యాలో
ఏరెనే గుల్లలు ఉయ్యాలో
ఏరెనే గుల్లల్లో ఉయ్యాలో
చేతుల్లా పట్టిరే ఉయ్యాలో
నలుగురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో
అడవికి పోయిరి ఉయ్యాలో
ఆత్రాన పూసిన ఉయ్యాలో
తంగెడు పువ్వంట ఉయ్యాలో
ఒక్క తల్లిపిల్లలే ఉయ్యాలో
నలుగురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో
బంతిపూలతోట కుయ్యాలో
బావలే వచ్చిరి ఉయ్యాలో
బంతిపూవులన్నీ ఉయ్యాలో
అక్కచెల్లెళ్ళురా ఉయ్యాలో
అక్కచెల్లెళ్ళు ఉయ్యాలో
కోసుకొన్నారమ్మ ఉయ్యాలో
మల్లెతోట్లకెళ్తె ఉయ్యాలో
వారు వచ్చినారు ఉయ్యాలో
మల్లెపూవులన్ని ఉయ్యాలో

నలుగురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో
నలుగురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో
కోసుకున్నారమ్మ ఉయ్యాలో
కోసిరాశి పోసి ఉయ్యాలో
ఏమి చేస్తారమ్మ ఉయ్యాలో
రుద్రాక్ష పూలన్ని ఉయ్యాలో
కోసుకున్నారమ్మ ఉయ్యాలో
తీరైన బతుకమ్మ ఉయ్యాలో
పేర్చుతున్నారమ్మ ఉయ్యాలో
పట్నము దాపున ఉయ్యాలో
బతుకమ్మ లేశారు ఉయ్యాలో
కోటొక్కపూవునే ఉయ్యాలో
చేసిరి బతుకమ్మ ఉయ్యాలో
తీరొక్కపూవునే ఉయ్యాలో
తీరైన బతుకమ్మ ఉయ్యాలో
రంగులది బతుకమ్మ ఉయ్యాలో
రత్నాల బతుకమ్మ ఉయ్యాలో
మూలమూలపువ్వు ఉయ్యాలో
ముత్యాల బతుకమ్మ ఉయ్యాలో
రాలిన పూలతో ఉయ్యాలో
రత్నాల బతుకమ్మ ఉయ్యాలో
పన్నెండు రంగుల ఉయ్యాలో
పూజింతురు బతుకమ్మ నుయ్యాలో
పట్నంబులోన ఉయ్యాలో
పద్దెనిమిది వాడలూ ఉయ్యాలో
నలుగురక్క చెల్లెళ్ళు ఉయ్యాలో

ఉత్తముని పేరేమి ఉయ్యాలో

ఉత్తముని పేరేమి ఉయ్యాలో
ఊరు పేరేమి ఉయ్యాలో
సత్యపురుషుల గన్న ఉయ్యాలో
సాధువు పేరేమి ఉయ్యాలో
ఉత్తముడు దశరథుడు ఉయ్యాలో
ఊరు అయోధ్య ఉయ్యాలో
ఇల్లాళ్ళు ముగ్గురు ఉయ్యాలో
ఈ దశరథునకు ఉయ్యాలో
పిల్లలు నల్గురు ఉయ్యాలో
పేరు గలవారు ఉయ్యాలో

సత్య పురుషునిగన్న ఉయ్యాలో
సాధ్వీ కౌసల్య ఉయ్యాలో
శ్రీరామ జయరామ ఉయ్యాలో
శృంగారరామ ఉయ్యాలో
జగతిపై రామయ్య ఉయ్యాలో
జన్మించినాడు ఉయ్యాలో
సత్యమ్ము లోకాన ఉయ్యాలో
స్థాపించినాడు ఉయ్యాలో
తల్లిదండ్రుల మాట ఉయ్యాలో
చెల్లించినాడు ఉయ్యాలో
సీతా మహాదేవి ఉయ్యాలో.

ఏనుగులా కట్లెపువ్వు గౌరమ్మ

ఏనుగులా కట్లెపువ్వు గౌరమ్మ
ఏమాని వర్ణింతునే గౌరమ్మ
తీరైన పువ్వప్పునే గౌరమ్మ
తీగలా ఒడ్డాణమే గౌరమ్మ
ఘనమైన గున్కపువ్వే గౌరమ్మ

గంటలా ఒడ్డాణమే గౌరమ్మ
ఒక్కేసి ఎల్కపండే గౌరమ్మ
దూరాన దోరపండే గౌరమ్మ
ఆ పండు దెప్పిత్తునే గౌరమ్మ
అక్షంత లేపిస్తునే గౌరమ్మ
పసుపుతో పూజిత్తునే గౌరమ్మ



చిత్రం: యాసాల ప్రకాశ్

బతుకమ్మ పట్టుక ఉయ్యాలో
బతుకమ్మను పట్టుక ఉయ్యాలో
బయలుదేరిరి తల్లి ఉయ్యాలో
తీరొక్క నగలే ఉయ్యాలో
నగలెల్ల పెట్టి ఉయ్యాలో
రాజ్యాన లేనివి ఉయ్యాలో
రవికలు తొడిగిరి ఉయ్యాలో
దేశాన లేనివి ఉయ్యాలో

చీర కట్టినారు ఉయ్యాలో
బంగారు ఒడ్డాణం ఉయ్యాలో
బిర్రుగా పెట్టిరి ఉయ్యాలో
వాడవాడ నందు ఉయ్యాలో
వస్తరే చెల్లెళ్లు ఉయ్యాలో
పాటలు పాడుదురు ఉయ్యాలో
బయలెల్లినారమ్మ ఉయ్యాలో.

సృష్టి లోపలను ఉయ్యాలో
మా తల్లి వెలసింది ఉయ్యాలో
మహనీయురాలు ఉయ్యాలో
అయోధ్య రామయ్య ఉయ్యాలో
అన్నయ్య మాకు ఉయ్యాలో
వాలుగన్నుల సీత ఉయ్యాలో
వదినెమ్మ మాకు ఉయ్యాలో
వారిద్దరూ కూడి ఉయ్యాలో
వనము కేగినారు ఉయ్యాలో
సీతమ్మ రామయ్య ఉయ్యాలో
దారి కదిలితే ఉయ్యాలో
పారిజాత పూలు ఉయ్యాలో
పలవరించినవి ఉయ్యాలో
సీత పుట్టగ నేల ఉయ్యాలో

లంకచెడ నేల ఉయ్యాలో
లంకకు విభీషణుడు ఉయ్యాలో
రాజుగా నేల ఉయ్యాలో
ఏడు ఏడు ఏండ్లు ఉయ్యాలో
పదునాలుగేండ్లు ఉయ్యాలో
ఎట్లుంటివి సీత ఉయ్యాలో
నట్టడవిలోన ఉయ్యాలో
లక్ష్మయ్య నీ మరిది ఉయ్యాలో
రక్షిస్తు వుండగా ఉయ్యాలో
దండాలు దండాలు ఉయ్యాలో
దశరథరామ ఉయ్యాలో
దయలేద మముచూడ ఉయ్యాలో
దాక్షిణ్యధామ ఉయ్యాలో.

కుంకుమల గుప్పిత్తునే గౌరమ్మ
పట్టు సీరెలు దెత్తునే గౌరమ్మ
పట్టు రైకెలు దెత్తునే గౌరమ్మ
ఎండి కోలలు దెత్తునే గౌరమ్మ
పైడి కోలలు దెత్తునే గౌరమ్మ
ఆ కోల లీ కోలలే గౌరమ్మ
దేవదారీ కోలలే గౌరమ్మ.



సీతమ్మ వాకిట ఉయ్యాలో

సీతమ్మ వాకిట ఉయ్యాలో
పరిసి ముగ్గులేసె ఉయ్యాలో
పటుమాని రాములు ఉయ్యాలో
పైడి దువ్వెన పంపె ఉయ్యాలో
వద్దని సీతమ్మ ఉయ్యాలో
తిప్పి పంపినది ఉయ్యాలో
ఒప్పుకొని రాములు ఉయ్యాలో
వడ్డాణము పంపె ఉయ్యాలో
వద్దని సీతమ్మ ఉయ్యాలో
తానలిగి పండె ఉయ్యాలో
ముప్పది మూల్లాది ఉయ్యాలో
ముసుగు పచ్చరము ఉయ్యాలో
ముద్దురాలు సీతమ్మ ఉయ్యాలో
ముసుకొప్పు పట్టె ఉయ్యాలో
పసురాలు సీతమ్మ ఉయ్యాలో
పండుకొన్నది ఉయ్యాలో
అత్త కౌసల్య ఉయ్యాలో
లేపిన లేవది ఉయ్యాలో
ఆడబిడ్డ శాంత ఉయ్యాలో
లేపిన లేవది ఉయ్యాలో
భర్త శ్రీరాములు ఉయ్యాలో
లేపిన లేవది ఉయ్యాలో
పొద్దున మన ఊరిలో ఉయ్యాలో
పొట్లెపూల అంగడి ఉయ్యాలో
పొట్లెపూల చీర ఉయ్యాలో
కొని తెస్త లేవమ్మ ఉయ్యాలో
మధ్యాహ్నము మన ఊరిలో ఉయ్యాలో
మల్లెపూల అంగడి ఉయ్యాలో
మల్లెపూలు చాలా ఉయ్యాలో
కొని తెస్తా లేవమ్మ ఉయ్యాలో
సాయంత్రం మన ఊరిలో ఉయ్యాలో
సన్నజాజుల అంగడి ఉయ్యాలో
సన్నజాజి పూలు ఉయ్యాలో
తెస్త లేవమ్మ ఉయ్యాలో
ముసిముసి నవ్వుకుంటు ఉయ్యాలో
ముసుగైన తీసె ఉయ్యాలో
పకపక నవ్వుకుంటు ఉయ్యాలో
పరుపైన చుట్టె ఉయ్యాలో
సతియు, పతియు ఉయ్యాలో
సంతోషముండిరి ఉయ్యాలో
ఆలుమగలిద్దరు ఉయ్యాలో
ఆనందముగుండిరి ఉయ్యాలో.

నాగేటి సాల్లల్ల ఉయ్యాలో

నాగేటి సాల్లల్ల ఉయ్యాలో
సీతమ్మ పుట్టింది ఉయ్యాలో
జనక మారాజింట ఉయ్యాలో
పెరిగింది సీతమ్మ ఉయ్యాలో
పెరిగినా సీతమ్మ ఉయ్యాలో
పెళ్ళిళ్ళు గోరింది ఉయ్యాలో
ఏడిండ్ల సందునా ఉయ్యాలో
ఎలబద్రి చెట్టు ఉయ్యాలో
ఆ ఎలబద్రి చెట్టుకూ ఉయ్యాలో
ఏడే మొగ్గలూ ఉయ్యాలో
ఏడు మొగ్గలూ ఉయ్యాలో
ఏడు మొగ్గల పత్తి ఉయ్యాలో
తక్కెడూ అయ్యింది ఉయ్యాలో
అ తక్కెడూ పత్తికీ ఉయ్యాలో
వొక్కటే ఏకు ఉయ్యాలో
ముసలోళ్ళు వడికిరీ ఉయ్యాలో
ముత్యాల పోగు ఉయ్యాలో
పడుసోళ్ళు వడికిరీ ఉయ్యాలో
పగడాల పోగు ఉయ్యాలో
ఆ పోగు ఈ పోగు ఉయ్యాలో
కలె పడుగు జుట్టిదీ ఉయ్యాలో
చింతకింది సాలయ్య ఉయ్యాలో
చీరె నెయ్యవయ్య ఉయ్యాలో
నేసెనే శాలయ్య ఉయ్యాలో
నెలకొక్క గజము ఉయ్యాలో
అంచుకూ ఏసిండు ఉయ్యాలో
అర్ధనాల పోగు ఉయ్యాలో
కొంగుకూ ఏసిండు ఉయ్యాలో
బంగారు పోగు ఉయ్యాలో
ఆ సీర నైతేనే ఉయ్యాలో
సీతమ్మ మెచ్చెనే ఉయ్యాలో.

చిన్న చేతికి రెండు ఉయ్యాలో

చిన్న చేతికి రెండు ఉయ్యాలో
సన్నపు గాజులు ఉయ్యాలో
అవ్వి నా చేతికి ఉయ్యాలో
చుక్కలయ్యి మెరిసె ఉయ్యాలో
పరమాత్ముడిచ్చిండు ఉయ్యాలో
పసుపు కుంకుమ ఉయ్యాలో
అవి నా నుదుటికి ఉయ్యాలో
పద్మములయి మెరిసె ఉయ్యాలో
సూర్యుడు ఇచ్చిండు ఉయ్యాలో
చుక్కల మట్టెలు ఉయ్యాలో
అవ్వి నా కాళ్లకు ఉయ్యాలో
చుక్కలయ్యి మెరిసె ఉయ్యాలో
చంద్రుడు ఇచ్చిండు ఉయ్యాలో
చందనపు రింగులు ఉయ్యాలో
అవ్వి నా చెవులకు ఉయ్యాలో
కమ్మలయ్యి మెరిసె ఉయ్యాలో
భగవంతుడిచ్చిండు ఉయ్యాలో
బంతిపూ బారులు ఉయ్యాలో
అవ్వి నా కొప్పునా ఉయ్యాలో
బంగారు పూతలే ఉయ్యాలో
పరమేశుడిచ్చిండు ఉయ్యాలో
పాలల్ల పగడాలు ఉయ్యాలో
అవ్వి నా మెడలోన ఉయ్యాలో
ముత్యాల హారాలు ఉయ్యాలో
రాజేంద్రుడిచ్చిండు ఉయ్యాలో
దోసిళ్ల రత్నాలు ఉయ్యాలో
అవ్వి నా కొప్పులో ఉయ్యాలో
చెక్కుడూ బిళ్లలే ఉయ్యాలో
బ్రహ్మదేవుడిచ్చె ఉయ్యాలో
బంగారు రేకులు ఉయ్యాలో
అవ్వి నా నడుముకు ఉయ్యాలో
రింగుల వడ్డానముయ్యాలో
విష్ణుమూర్తి ఇచ్చె ఉయ్యాలో
ఇంపైన వంకులు ఉయ్యాలో
అవి నా దండెలకు ఉయ్యాలో
ధగధగా మెరిసెను ఉయ్యాలో
కృష్ణుడూ ఇచ్చిండు ఉయ్యాలో
గజ్జెల పట్టీలు ఉయ్యాలో
అవ్వి నా నట్టింట ఉయ్యాలో
ఘల్లుఘల్లున మోగె ఉయ్యాలో
వెంకటేశుడిచ్చె ఉయ్యాలో
వేయొక్క పగడంబు ఉయ్యాలో
అవ్వి నా పాపట్ల ఉయ్యాలో
పారిజాతంబులె ఉయ్యాలో
రామయ్య ఇచ్చిండు ఉయ్యాలో
బంగారు పింఛాలు ఉయ్యాలో
మల్లె పూల పొదలు ఉయ్యాలో
సన్నజాజులు అల్లి ఉయ్యాలో
పార్వతి పూజకు ఉయ్యాలో
బయలెల్లె పడతులు ఉయ్యాలో
కాత్యాయని పూజకు ఉయ్యాలో
కాంతలంతా కదిలె ఉయ్యాలో
కాత్యాయని పూజకు ఉయ్యాలో
కాంతలంతా కదిలె ఉయ్యాలో.

మల్లెలు మల్లెలు మల్లెపువ్వులో

మల్లెలు మల్లెలు మల్లెపువ్వులో
మా వూరి కట్టమీద బంతిపువ్వులో ॥ 2 ॥
(మల్లెలు మల్లెలు - మల్లెపువ్వులో - 2)
(మా వూరికట్టమీద - బంతిపువ్వులో - 2)
బంతిపూల బాటలల్లో రాముడెల్లెనో
రామునెంట రతనాల చిలకలెల్లెనో - 2
మల్లెలు మల్లెలు మల్లెపువ్వులో
మా వూరి కట్టమీద కట్లపువ్వులో ॥ 2 ॥
(మల్లెలు మల్లెలు - మల్లెపువ్వులో - 2)
(మా వూరికట్టమీద - కట్లపువ్వులో - 2)
కట్లపూల బాటలల్లో కృష్ణుడెల్లెనో
కృష్ణునెంట నెమలీక పింఛమెల్లెనో - 2
కట్లపూల బాటలల్లో కృష్ణుడెల్లెనో
కృష్ణునెంట నెమలీక పింఛమెల్లెనో 2
గన్నేరు గన్నేరు జాజిమొగ్గలో
మా వూరి కట్టమీద గునుకపువ్వులో ॥ 2 ॥
(గన్నేరు గన్నేరు జాజిమొగ్గలో - 2)
(మా వూరికట్టమీద గునుకపువ్వులో - 2)
గునుక పూల దారిలోన గణపతెల్లెనో -2
గణపయ్య వెంట నడిచి ఎలుక ఎల్లెనో - 2
గునుక పూల దారిలోన గణపతెల్లెనో -2
గణపయ్య వెంట నడిచి ఎలుక ఎల్లెనో 2
గుగ్గుమ్మ గుమ్మడి గుమ్మడిపువ్వులో
మా వూరి గుడిముందు శంఖు పువ్వులో ॥ 2 ॥
(గుగ్గుమ్మ గుమ్మడి గుమ్మడిపువ్వులో - 2)
(మా వూరిగుడిముందు శంఖు పువ్వులో - 2)
శంఖు పూల వనంలోన శివుడెల్లెనో -2
శివునెంట నాట్యమాడి నంది వెళ్లెనో - 2
శంఖు పూల వనంలోన శివుడెల్లెనో -2
శివునెంట నాట్యమాడి నంది వెళ్లెనో 2
తంగేడు తంగేడు సంద్రపువ్వులో
మా వూరి కట్టమీద రుద్రాక్షలో - 2
(తంగేడు తంగేడు సంద్రపువ్వులో - 2)
(మా వూరికట్టమీద రుద్రాక్షలో - 2)
రుద్రాక్షవనంలో రుద్రుడే నడవంగ
రుద్రునెంట పావురాల గుంపులే ఎల్లంగ ॥ 2 ॥
రుద్రాక్షవనంలో రుద్రుడే నడవంగ -2
రుద్రునెంట పావురాల గుంపులే ఎల్లంగ -2
మల్లెలు మల్లెలు మల్లెపువ్వులో
మా వూరికట్టమీద పత్తిపువ్వులో - 2
(మల్లెలు మల్లెలు మల్లెపువ్వులో - 2)
(మా వూరికట్టమీద పత్తిపువ్వులో - 2)
పత్తిపూల బాటలల్లో పరమాత్ముడెల్లంగ
పరమాత్ముని వెంట పాల చిలక లెల్లెనో ॥ 2 ॥

వెండి కొండలపైన ఉయ్యాలో

వెండి కొండలపైన ఉయ్యాలో వెలసిన తల్లికి ఉయ్యాలో
పార్వతీదేవికి ఉయ్యాలో పాపాయి పుట్టింది ఉయ్యాలో
పుట్టింది ఎవ్వరూ ఉయ్యాలో పోశమ్మ తల్లి ఉయ్యాలో
లోకాలనేలేటి ఉయ్యాలో చల్లటి తల్లమ్మ ఉయ్యాలో
గండదీపంబులు ఉయ్యాలో నిండుగా బోనాలు ఉయ్యాలో
కాపాడి రక్షించు ఉయ్యాలో మా తల్లి పోచమ్మ ఉయ్యాలో
తప్పులను మన్నించు ఉయ్యాలో మా తల్లి పోచమ్మ ఉయ్యాలో
శివలోక పట్నాన ఉయ్యాలో తండ్రి శివుడమ్మ ఉయ్యాలో
పార్వతిదేవికి ఉయ్యాలో సంతానమేడుగురు ఉయ్యాలో
ఏడుగురి ఎనకన ఉయ్యాలో ఏ చోద్యమే లేదు ఉయ్యాలో
రావిచెట్టుకు రెండు ఉయ్యాలో దీపాలు ముట్టించి ఉయ్యాలో
రాజ్యాలు యేలేటి ఉయ్యాలో తండ్రి శివుడమ్మ ఉయ్యాలో
మర్రిచెట్టుకు రెండు ఉయ్యాలో దీపాలు ముట్టించి ఉయ్యాలో
మా లోకమేలేటి ఉయ్యాలో తండ్రి శివుడమ్మ ఉయ్యాలో
ఏడుగురు బిడ్డలు ఉయ్యాలో సంతానముండదు ఉయ్యాలో
ఏడుగురి ఎనకన ఉయ్యాలో ఏ చోద్యమే లేదు ఉయ్యాలో
వాగులు దాటంగ ఉయ్యాలో వాకరింతలాయె ఉయ్యాలో
కాల్వలు దాటంగ ఉయ్యాలో కడుపుల ఏర్పడే ఉయ్యాలో
మూడేసి నెలలు ఉయ్యాలో ముద్దలేర్పడే ఉయ్యాలో
నాలుగేసి నెలలు ఉయ్యాలో నవ్వె చందమామ ఉయ్యాలో
ఐదేసి నెలలు ఉయ్యాలో అయుష్షునే పోసె ఉయ్యాలో
ఆరేసి నెలలు ఉయ్యాలో అవతరించె రూపు ఉయ్యాలో
ఏడేసి నెలలు ఉయ్యాలో వెలగ పండునడిగె ఉయ్యాలో
ఎనిమిదో నెలలు ఉయ్యాలో కలెదిరిగె కడుపుల ఉయ్యాలో
తొమ్మిదేసి నెలలు ఉయ్యాలో దోసపండ్లనడిగె ఉయ్యాలో
అన్నించి పార్వతి ఉయ్యాలో ఏమడిగినాది ఉయ్యాలో
ముప్పయి కూరలు ఉయ్యాలో ముల్క సారులన్ని ఉయ్యాలో
అరవయి కూరలు ఉయ్యాలో అల్లము పచ్చళ్లు ఉయ్యాలో
డెబ్బయి కూరలు ఉయ్యాలో దండి పాలు పెరుగు ఉయ్యాలో
నడుమ అన్నమందు ఉయ్యాలో నల్లావుల నెయ్యి ఉయ్యాలో
చక్కని పార్వతి ఉయ్యాలో బోనం చేసినాది ఉయ్యాలో
ఆకులు పోకలు ఉయ్యాలో ఇడియము చేసిరి ఉయ్యాలో
తండ్రి శివుడమ్మ ఉయ్యాలో తల్లి పార్వతిదేవి ఉయ్యాలో
నందిమీద శివుడు ఉయ్యాలో సాలుబడ్డాడమ్మ ఉయ్యాలో
పట్టేరి నందిని ఉయ్యాలో పగ్గాల తోటి ఉయ్యాలో
కట్టేరి నందిని ఉయ్యాలో ద్వజస్తంభానికి ఉయ్యాలో
వచ్చేటి నందికి ఉయ్యాలో ఏమి వందనాలు ఉయ్యాలో
ఎర్రని డెక్కలకు ఉయ్యాలో వెయ్యి వందనాలు ఉయ్యాలో
నల్లని డెక్కలకు ఉయ్యాలో నాడె వందనాలు ఉయ్యాలో
పచ్చని డెక్కలకు ఉయ్యాలో పగిడి వందనాలు ఉయ్యాలో
కడుపుల నొచ్చెనే ఉయ్యాలో తన వార్ని పిలిచెనే ఉయ్యాలో
దయ్యాలు భూతాలు ఉయ్యాలో కడుపుల పోచమ్మ ఉయ్యాలో
కలకోటి బిడ్డలను ఉయ్యాలో కడుపుల పోచమ్మ ఉయ్యాలో
అమ్మరో పార్వతి ఉయ్యాలో అదిరి పడకమ్మ ఉయ్యాలో
అదిరి పడకమ్మ ఉయ్యాలో ఊరికే పుట్టను ఉయ్యాలో
ముత్తుమూ భండారు ఉయ్యాలో ముంగలొడి గావాలె ఉయ్యాలో
నందుమూ భండారు ఉయ్యాలో నడుమొడి గావాలె ఉయ్యాలో
పందుమూ భండారు పక్కవొడి కావాలి ఉయ్యాలో
ఏడేడు పట్నాల ఉయ్యాలో ఎల్లలే రాయాలే ఉయ్యాలో
సెందమ్మ పట్నాలు ఉయ్యాలో నెదురనే రాయాలి ఉయ్యాలో
పచ్చపిండి పట్నాలుయ్యాలో పాటిగా రాయాలి ఉయ్యాలో
తెల్లపిండి పట్నాలుయ్యాలో తెలివిగా రాయాలి ఉయ్యాలో
వారంచు చీరలు ఉయ్యాలో అవి నాకు కావాలి ఉయ్యాలో
అద్దాల రవికలు ఉయ్యాలో అవి నాకు కావాలి ఉయ్యాలో
కొబ్బరి కాయలు ఉయ్యాలో కోటిగా కావాలి ఉయ్యాలో
నిమ్మయి కాయలు ఉయ్యాలో నిలువునా కోయాలె ఉయ్యాలో
బాయిల్ల రాముడు ఉయ్యాలో బాగుగా రావాలె ఉయ్యాలో
ఎండిపి జమిడికెలు ఉయ్యాలో వేపాకు రెమ్మలు ఉయ్యాలో
గొప్పగా శరణాలు ఉయ్యాలో ఘనముగా కావాలె ఉయ్యాలో
పుడితివే పోచమ్మ ఉయ్యాలో దుడ్డుక్కట్టాలమ్మ ఉయ్యాలో
పట్టనే పట్టింది ఉయ్యాలో చెట్ల సంచారము ఉయ్యాలో
యెల్లినా గౌరమ్మ ఉయ్యాలో ఏగిరంగా పాయె ఉయ్యాలో
గోరంత పొదలల్ల ఉయ్యాలో కూసున్నదోయమ్మ ఉయ్యాలో
అడువుల్లనే ఉండి ఉయ్యాలో శివుని పొట్టమీద ఉయ్యాలో
బొబ్బలు పుట్టించె ఉయ్యాలో అమ్మవారయ్యింది ఉయ్యాలో
పుట్ల బాధలొస్తె ఉయ్యాలో పోచమ్మను మెప్పించె ఉయ్యాలో
కల్లు సాక పోసి ఉయ్యాలో కోళ్లను ఎదిరిచ్చి ఉయ్యాలో
వేగన్న బోనాలు ఉయ్యాలో ఎదురుఘటము కుండలుయ్యాలో
తెల్ల రేఖ చీరలుయ్యాలో అంచుయే రవికలు ఉయ్యాలో
ధూపమ్ము నీకేసి ఉయ్యాలో దీపాలు నిలిపిరి ఉయ్యాలో
వందనం వందనం ఉయ్యాలో మా తల్లి పోచమ్మ ఉయ్యాలో
జగమేలు తల్లికి ఉయ్యాలో వందనాలు తల్లి ఉయ్యాలో
వందనం వందనం ఉయ్యాలో మాతల్లి పోచమ్మ ఉయ్యాలో.

రేపల్లె వాడల్లో వలలో

రేపల్లె వాడల్లో వలలో కృష్ణుడి ఆటల్లో వలలో
ఆటాలాడుకోని వలలో ఇంటికి రాగానే వలలో
తల్లి యశోదమ్మ వలలో కాళ్లకు నీళ్లిచ్చె వలలో
కాళ్లకు నీళ్లిచ్చె వలలో కలియపార చూసె వలలో
చేతులకు నీళ్లిచ్చె వలలో తేరిపార చూసె వలలో
తల్లి యశోదమ్మ వలలో ఏమని అనుచుండె వలలో
నీ వేలి ఉంగరమూ వలలో ఏదిర కృష్ణయ్య వలలో
పాలు పిండబోతే వలలో పాలల్లో పడెనే వలలో
పట్టుబట్ట తెచ్చి వలలో పాలన్ని వడబోసే వలలో
ఇండ్ల లేదుర కృష్ణా వలలో మాయదారి కృష్ణా వలలో
పెరుగులమ్మ బోతే వలలో పెరుగుల పడెనేమో వలలో
పెరుగుదుత్తలు తెచ్చి వలలో పెరుగంత వడబోసె వలలో
ఇండ్ల లేదుర కృష్ణా వలలో మాయదారి కృష్ణా వలలో
చల్ల చెయ్యబోతే వలలో చల్లల్ల పడెనేమో వలలో
సైనుబట్ట తెచ్చి వలలో పాలన్ని వడబోసే వలలో
ఇండ్ల లేదుర కృష్ణా వలలో మాయదారి కృష్ణా వలలో
వెన్న దీయబోతె వలలో వెన్నలో పడెనేమో వలలో
వెండి గిన్నెలు తెచ్చి వలలో వెన్నలో వెతికి వలలో
ఇండ్ల లేదుర కృష్ణా వలలో మాయదారి కృష్ణా వలలో
బట్టలుతకబోతే వలలో బాయిల్ల పడెనేమో వలలో
బాయిల్ల నీళ్లన్ని వలలో బండ్లల్ల బోయించె వలలో
ఇండ్ల లేదుర కృష్ణా వలలో మాయదారి కృష్ణా వలలో.

ఇప్పటి వరకు ప్రచురించిన పాటల సేకరణ నవీన్ ఆచారి,
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ జాగృతి.

ఆకాశాన పోయేటి ఉయ్యాలో

ఆకాశన పోయేటి ఉయ్యాలో
అడవి పక్షుల్లారా ఉయ్యాలో
అమ్మ ఏమన్నది ఉయ్యాలో
వన్నె రామచిలుక ఉయ్యాలో
అమ్మ అరునెల్లు ఉయ్యాలో
ఉండి పొమ్మన్నది ఉయ్యాలో
బాపు ఏమన్నాడు ఉయ్యాలో
వన్నె రామచిలుక ఉయ్యాలో
బాపు పట్నంలోన ఉయ్యాలో
చదువుకోమన్నాడు ఉయ్యాలో
అన్న ఏమన్నాడు ఉయ్యాలో
వన్నె రామచిలుక ఉయ్యాలో
అన్నా అవుల్లేగ ఉయ్యాలో
వెంటపొమ్మన్నాడు ఉయ్యాలో
తమ్ముడేమన్నాడు ఉయ్యాలో
ఒసే రామ చిలుక ఉయ్యాలో
తమ్ముడు తాంబూలం ఉయ్యాలో
పెద్దా పొమ్మన్నాడు ఉయ్యాలో

అక్క ఏమన్నది ఉయ్యాలో
ఒసే రామచిలుక ఉయ్యాలో
అక్కా అద్దాల రవిక ఉయ్యాలో
పెద్దారమ్మన్నది ఉయ్యాలో
చెల్లె ఏమన్నది ఉయ్యాలో
ఒసే రామచిలుక ఉయ్యాలో
చెల్లె చెట్లా రవికే ఉయ్యాలో
పెడ్త రమ్మన్నది ఉయ్యాలో
వదినే ఏమన్నది ఉయ్యాలో
ఒసే రామచిలుక ఉయ్యాలో
వదిన వంటశాలకు వచ్చి ఉయ్యాలో
తిని పొమ్మన్నది ఉయ్యాలో
మరదలేమన్నది ఉయ్యాలో
ఒసే రామచిలుక ఉయ్యాలో
మరదలు మంచిది ఉయ్యాలో
మళ్ళీ రమ్మన్నది ఉయ్యాలో

సేకరణ: **మారోజు దేవేంద్ర,**
పాడిన వారు: **డి. కమల,**
హైదరాబాద్



చిత్రం: బీర శ్రీనివాస్

శ్రీరాముడు సీత ఉయ్యాలో

శ్రీరాముడు సీత ఉయ్యాలో
సారి బైలెల్లంగ ఉయ్యాలో
పారిజాతం పువ్వు ఉయ్యాలో
పరిమళం పుట్టె ఉయ్యాలో
పోవయ్య ఓ స్వామి ఉయ్యాలో
తేవయ్య ఆ పువ్వు ఉయ్యాలో
మనది గాదె సీత ఉయ్యాలో
మన్నె వారి తోట ఉయ్యాలో
మనకంటె ఎక్కువ ఉయ్యాలో

కట్టుకున్న చీరె ఉయ్యాలో
కాసేపూసి నాది ఉయ్యాలో
చెట్టు కదలకుండ ఉయ్యాలో
కొమ్మవంచి నాది ఉయ్యాలో
కొమ్మ కదలకుండ ఉయ్యాలో
పువ్వు ముట్టినాది ఉయ్యాలో
అంతట్ల కాతోట ఉయ్యాలో
కాపువాడు వచ్చె ఉయ్యాలో
ఎవ్వరమ్మ మీరు ఉయ్యాలో

పూలు తెంపేవారు ఉయ్యాలో
అయోధ్య నేలేటి ఉయ్యాలో
దశరథ మారాజు ఉయ్యాలో
అతని పెద్ద భార్య ఉయ్యాలో
కౌసల్యదేవి ఉయ్యాలో
ఆమె పెద్ద కుమారుడు ఉయ్యాలో
శ్రీరాముని భార్యను ఉయ్యాలో
సీతాను నేను ఉయ్యాలో
అట్లయితె మా యింటి ఉయ్యాలో
పెద్ద కోడలువమ్మ ఉయ్యాలో
అనగానే సీతమ్మ ఉయ్యాలో
తల్లిడిల్లిపోయె ఉయ్యాలో

హరిహరీ నీ తోట ఉయ్యాలో
అగ్గయి పోను ఉయ్యాలో
రామరామ నీ తోట ఉయ్యాలో
రాల్లయిపోను ఉయ్యాలో
భూమీమ్మీద ఈ పువ్వు ఉయ్యాలో
పుయ్యాక పోను ఉయ్యాలో
పాయకా పదిపుట్టు ఉయ్యాలో
పల్లేర్లు కాయ ఉయ్యాలో
అని శాపమిచ్చి ఉయ్యాలో
మరలింది సీత ఉయ్యాలో
అప్పుడే ఆ తోట ఉయ్యాలో
బూడిదయి పోయింది ఉయ్యాలో.

ఆకాశమందు ఉయ్యాలో

ఆకాశమందు ఉయ్యాలో
అల్లెనూ మేఘాలు ఉయ్యాలో
మేలైన కాంతి ఉయ్యాలో
అందునా గౌరమ్మా ఉయ్యాలో
ఆనందమొప్ప ఉయ్యాలో
కన్నులా కింపుగా ఉయ్యాలో
కనిపించె బాగ ఉయ్యాలో
గౌరమ్మ వెనుక ఉయ్యాలో

గౌరీశుడు గలడు ఉయ్యాలో
పులితోలును గట్టి ఉయ్యాలో
పునకా చేపట్టి ఉయ్యాలో
కొండ జంగమయ్య ఉయ్యాలో
కండెందు మౌళి ఉయ్యాలో
భక్తులా పాలింప ఉయ్యాలో
వచ్చేను సతిగూడి ఉయ్యాలో
జనులందరినీ జూసి ఉయ్యాలో

సంతోషంబుగా ఉయ్యాలో
అత్తమామల సేవ ఉయ్యాలో
అందెలు గజ్జెలు ఉయ్యాలో
కష్టముల కోర్చితే ఉయ్యాలో
కంకణా చేకట్లు ఉయ్యాలో
భర్తసేవ మీకు ఉయ్యాలో
బంగారు గొలుసులూ ఉయ్యాలో
అని ఇట్లు తెలిపి ఉయ్యాలో
అటు మాయమైరి ఉయ్యాలో
మాయమైన చోట ఉయ్యాలో
మల్లెలూ కురిసేనూ ఉయ్యాలో

మల్లెలు మొల్లలూ ఉయ్యాలో
మంకెనా పువ్వులూ ఉయ్యాలో
పువ్వులన్నీ చేర్చి ఉయ్యాలో
బతుకమ్మను పేర్చి ఉయ్యాలో
ఆటలూ ఆడిరీ ఉయ్యాలో
పాటలూ పాడిరీ ఉయ్యాలో
ఆకాశమందు ఉయ్యాలో
అల్లెనూ మేఘాలు ఉయ్యాలో.

సేకరణ: **బండారి జయశ్రీ,**
భువనగిరి

రామసక్కని బతుకమ్మ ఉయ్యాలో

రామ సక్కని బతుకమ్మ ఉయ్యాలో
రానే వచ్చినాది ఉయ్యాలో
పెద్ద వాళ్ళాడంగ ఉయ్యాలో
సద్దుల బతుకమ్మ ఉయ్యాలో
యాడాది కొక్కసారి ఉయ్యాలో
రానే వచ్చినాది ఉయ్యాలో
తంగేడి పువ్వులతోను ఉయ్యాలో
తల్లి నిను కొలవంగ ఉయ్యాలో
తలచిన కోరికలు ఉయ్యాలో
తప్పక తీర్తావు ఉయ్యాలో
గునుక పువ్వులతోను ఉయ్యాలో
ఘనమైన బతుకమ్మ ఉయ్యాలో
గుండెలనిండా ఉయ్యాలో
గుర్తు చేసుకున్నాం ఉయ్యాలో
రామసక్కని బతుకమ్మ ఉయ్యాలో
రానే వచ్చినాది ఉయ్యాలో
ఉద్రాశ పువ్వులతో ఉయ్యాలో
ఊరికై వెలుగై ఉయ్యాలో
ఊరందరు ఒక్కటై ఉయ్యాలో
పాటపాడెదరు ఉయ్యాలో
చామంతి పువ్వులతో ఉయ్యాలో
సంబరాలు చేయంగ ఉయ్యాలో
బంతి పువ్వులతోను ఉయ్యాలో
బంగారు బతుకమ్మ ఉయ్యాలో
కట్ల పువ్వులతోను ఉయ్యాలో
కళకళలాడేవు ఉయ్యాలో
ఆడవాళ్ళందరు ఉయ్యాలో
ఆనందంతోను ఉయ్యాలో
తీరొక్క పువ్వుతోను ఉయ్యాలో
తీర్చిదిద్దంగ ఉయ్యాలో
గుడిదీపం లాగా ఉయ్యాలో
ఊరి దేవతయ్యావు ఉయ్యాలో
యాడాది కొక్కసారి ఉయ్యాలో
రానే వచ్చినాది ఉయ్యాలో
రామసక్కని బతుకమ్మ ఉయ్యాలో
రత్నాల బతుకమ్మ ఉయ్యాలో
ముత్యాల బతుకమ్మ ఉయ్యాలో
ముచ్చటైన బతుకమ్మ ఉయ్యాలో

– బైతి దుర్గయ్య, సిద్దిపేట



కోడలా కోడలా ఉయ్యాలో

కోడలా కోడలా ఉయ్యాలో
కలికి ముత్యమా ఉయ్యాలో

పచ్చి పాలమీద ఉయ్యాలో
మీగడేమాయే ఉయ్యాలో

వేడి పాలమీద ఉయ్యాలో
వెన్నాలేమాయే ఉయ్యాలో

అత్త వినవే అత్త ఉయ్యాలో
అత్తా వినవమ్మ ఉయ్యాలో

పచ్చి పాలమీద ఉయ్యాలో
మీగాడుంటుంద ఉయ్యాలో

వేడి పాలమీద ఉయ్యాలో
వెన్నాలుంటాయ ఉయ్యాలో

అత్త నువ్వెట్టినా ఉయ్యాలో
ఆరళ్ళ కన్నా ఉయ్యాలో

ఆట్టడవిలో బోయి ఉయ్యాలో
మానుకానైతి ఉయ్యాలో

మానన్నకానైతి ఉయ్యాలో
మేకల్లు మోసు ఉయ్యాలో

బాలుడు మాయన్న ఉయ్యాలో
పాలు బిండంగా ఉయ్యాలో

బంగారు చెంబులో ఉయ్యాలో
ధారగానైతి ఉయ్యాలో

శ్రీలక్ష్మి మాయమ్మ ఉయ్యాలో
సల్ల చేయంగ ఉయ్యాలో

సిల్లుప కవ్వాన ఉయ్యాలో
సితుకాకానైతి ఉయ్యాలో.

మున్నూట అరవై ఉయ్యాలో

మున్నూట అరవై ఉయ్యాలో
ముత్య వ్రతములు ఉయ్యాలో

అన్నీట కెక్కువ ఉయ్యాలో
ఆదివారంబులు ఉయ్యాలో

వ్రతము చేయుచుండె ఉయ్యాలో
వైభవంబుగాను ఉయ్యాలో

సంచార సాములు ఉయ్యాలో
కదిలి వచ్చినారు ఉయ్యాలో

రాజు అన్నం పెక్కు ఉయ్యాలో
పిండీవంటలూ ఉయ్యాలో

రమ్యంగా చేయించె ఉయ్యాలో
రమణీ తానపుడు ఉయ్యాలో

నూట ఎనిమిది ఉయ్యాలో
నేతి బూరెలు ఉయ్యాలో

నూట ఎనిమిది ఉయ్యాలో
బ్రాహ్మణులపుడు ఉయ్యాలో

బంతి భోజనమునకు ఉయ్యాలో
లేపుకున్నాది ఉయ్యాలో

లెక్కకు ఒక బ్రాహ్మడు ఉయ్యాలో
ఇగ తక్కువాయె ఉయ్యాలో

ఏమి జేతునమ్మ ఉయ్యాలో
నోము భంగమగును ఉయ్యాలో

అంగళ్ళ ఉన్నదే ఉయ్యాలో
అంగవేడుకలు ఉయ్యాలో

చెట్టున బ్రాహ్మడు ఉయ్యాలో
కూర్చున్నపుడు ఉయ్యాలో

చిన్న పంచె చెంబు ఉయ్యాలో
పెట్టుకున్నాడు ఉయ్యాలో

వచ్చి సూర్యాత్మునికి ఉయ్యాలో
మొక్కుకున్నాది ఉయ్యాలో

ఎక్కడా చూసినా ఉయ్యాలో
బ్రాహ్మణుడు లేడు ఉయ్యాలో

చెప్పి వృత్తాంతము ఉయ్యాలో
శరణాని మ్రొక్కి ఉయ్యాలో

ఏమయ్య బ్రాహ్మడా ఉయ్యాలో
కూర్చున్నవేమి ఉయ్యాలో

మా యింట్లో నోమిది ఉయ్యాలో
రమ్మని పిలిచె ఉయ్యాలో

మీ యింట్లో నోముంటే ఉయ్యాలో
మాకేమి ఆనెను ఉయ్యాలో.

(కొంత భాగం)

సేకరణ: డా|| బండారు సుజాత శేఖర్,
హైదరాబాద్



రుద్రమదేవీ ఉయ్యాలో

రామ రామ రామ ఉయ్యాలో
రామనే శ్రీరామ ఉయ్యాలో
హరి హరి ఓ రామ ఉయ్యాలో
హరి బ్రహ్మదేవ ఉయ్యాలో
ఓరుగల్లు దేశాన్ని ఉయ్యాలో
ఏలినా రాజులూ ఉయ్యాలో
కాకతీయులు వారూ ఉయ్యాలో
కలికి తురాయిలూ ఉయ్యాలో
కాకతీయుల వంశమూ ఉయ్యాలో
కళకళలాడెనూ ఉయ్యాలో
కాకతీయుల వంశంలో ఉయ్యాలో
గణపతీ దేవుడూ ఉయ్యాలో
గణపతీ దేవునికి ఉయ్యాలో
సోమాంబ దేవికి ఉయ్యాలో
కలిగెనూ సంతానం ఉయ్యాలో
రుద్రమదేవీ ఉయ్యాలో
ఆల్లారు ముద్దుగా ఉయ్యాలో
పెంచారు దేవినీ ఉయ్యాలో
యుద్ధవిద్యలన్నీ ఉయ్యాలో
వ్యూహాత్మకంగా ఉయ్యాలో
విలువిద్యలన్నీ ఉయ్యాలో
విలువలాతోని ఉయ్యాలో
రాజనీతిని వారు ఉయ్యాలో
న్యాయబద్ధంగా ఉయ్యాలో
శివదేవయ్య (గారి) ఉయ్యాలో
శిష్యురాలిగాను ఉయ్యాలో
అన్ని విద్యలలోన ఉయ్యాలో
అరితేరినాది ఉయ్యాలో
శక్తిమంతురాలుగా ఉయ్యాలో
బుద్ధిమంతురాలిగా ఉయ్యాలో
ఎదిగెనూ ఆ వనిత ఉయ్యాలో
ధీరవనితగాను ఉయ్యాలో
అప్పుడే రుద్రమకు ఉయ్యాలో
పెండ్లీడు వచ్చెనూ ఉయ్యాలో
వీరభద్రుని తోని ఉయ్యాలో
వివాహమాయెనూ ఉయ్యాలో
ఇద్దరూ బిడ్డలూ ఉయ్యాలో
ముద్దుగా ఉన్నారు ఉయ్యాలో
ముద్దుముద్దుగా వారు ఉయ్యాలో
పెరుగ సాగినారు ఉయ్యాలో
అప్పుడూ జరిగెనూ ఉయ్యాలో
అనుకోని ఆపదా ఉయ్యాలో
భర్తయిన భద్రుడూ ఉయ్యాలో
పరమపదించాడు ఉయ్యాలో
అప్పుడూ రుద్రమ ఉయ్యాలో
ధైర్యశాలి అయి ఉయ్యాలో
ముందడుగు వేసెనూ ఉయ్యాలో
వీరనారీ అయి ఉయ్యాలో
వీరులతో సమానం ఉయ్యాలో
తండ్రి గణపతితో ఉయ్యాలో
మంతనాలు చేసెను ఉయ్యాలో
బిడ్డ రుద్రమకూ ఉయ్యాలో
పట్టాభిషేకమే ఉయ్యాలో
చేసినాడమ్మ ఉయ్యాలో
అంగరంగ వైభవంగా ఉయ్యాలో
జరిగినాదమ్మ ఉయ్యాలో
అందరీ ఆశీస్సులూ ఉయ్యాలో
అందిపుచ్చుకునే ఉయ్యాలో
ధీర రుద్రమకూ ఉయ్యాలో
దీర్ఘాయుష్షమ్మా ఉయ్యాలో
భరతనారిదీ ఉయ్యాలో
భవ్య చరితమమ్మా ఉయ్యాలో.

సేకరణ: **జింతుల సుచరిత,**
జగిత్యాల

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
బంగారు బతుకమ్మ ఉయ్యాలో

పెద్దలకు వచ్చింది ఉయ్యాలో
పెత్రామవాస ఉయ్యాలో

బాలలకు వచ్చింది ఉయ్యాలో
బతుకమ్మ పండుగా ఉయ్యాలో

ముందు నిన్ను దలుతు ఉయ్యాలో
ముత్యాల పోసవ్వ ఉయ్యాలో

'హరి'ని దలిచినాను ఉయ్యాలో
'సిరి'ని దలిచినాను ఉయ్యాలో

పూడూరు ఎల్లమ్మ ఉయ్యాలో
నీకు దండవమ్మ ఉయ్యాలో

బోడగుట్ట సామి ఉయ్యాలో
నీకు మొక్కితినయ్య ఉయ్యాలో

మొక్కినా వారికి ఉయ్యాలో
తోడు నీడ గుండు ఉయ్యాలో

గౌరమ్మ నీ పాట ఉయ్యాలో
ఘనకీర్తి దెచ్చింది ఉయ్యాలో

బతుకమ్మ నీ పాట ఉయ్యాలో
బ్రహ్మదేవుడు మెచ్చె ఉయ్యాలో

తీరొక్క పూలతో ఉయ్యాలో
నిన్ను వేర్తువమ్మ ఉయ్యాలో

పస్పు కుంకుమతోని ఉయ్యాలో
గౌరమ్మను జేసి ఉయ్యాలో

బతుకమ్మలో వెట్టి ఉయ్యాలో
ఆడి పాడుకుంట ఉయ్యాలో

అష్టమీ రోజున ఉయ్యాలో
ఊరి సెర్ల నిన్ను ఉయ్యాలో

భక్తితోడ విడిచి ఉయ్యాలో
బాధ పడుదుమమ్మ ఉయ్యాలో

ఇచ్చుకో వాయినమూ ఉయ్యాలో
పుచ్చుకో వాయినమూ ఉయ్యాలో

ఆడిబిడ్డలకైతే ఉయ్యాలో
ఆనందమాయెనే ఉయ్యాలో

తెలంగాణలోన ఉయ్యాలో
కొండంత పండుగే ఉయ్యాలో.

* వేర్తుము=పేర్చుదుము

సేకరణ: **వెల్మల రాంరెడ్డి,**
శ్రీమతి కడారి ఎల్లమ్మ
పూడూరు, కరీంనగర్

బతుకమ్మ కోల్

బతుకమ్మ బతుకమ్మ కోల్
బంగారు గౌరమ్మ కోల్

తంగేడు పూలలో కోల్
తల్లి గౌరమ్మ కోల్

మా ఊరు సందునా కోల్
మామిళ్ల కిందా కోల్

బాలలంతా కూడి కోల్
బతుకమ్మ ఆడంగా కోల్

ఆడవారి అక్కమ్మ కోల్
ఆటకు బయలెల్లే కోల్

చుక్క చంద్రుడు కోల్
చూడ బయలెల్లే కోల్.



హోమియోతో దీర్ఘకాల వ్యాధులపై విజయం

కాలేయ జబ్బులు(హెపటైటిస్ బి, సి)

హెపటైటిస్ వైరస్ ప్రభావం ప్రధానంగా కాలేయంపై ఉంటుంది. ఈ వైరస్ ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తుంది. తల్లి నుంచి శిశువుకు కూడా సంక్రమించే అవకాశం ఉంది. లైంగిక సంబంధాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. అయితే హెపటైటిస్ బీ చాలా ఆలస్యంగా బయటపడుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్సరాల తర్వాత బయటపడవచ్చు. ఫ్యాటీలివర్‌లో ముఖ్యంగా రెండు రకాలుంటాయి.

ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ ఆల్కహాల్ ఎక్కువగా తీసుకునే వారిలో వస్తుంది. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ స్థూలకాయుల్లో, జీవక్రియల్లో అసంబద్ధమైన మార్పులు వచ్చినపుడు కొవ్వు కాలేయంలో చేరిపోతూ ఉంటుంది.

లక్షణాలు : అజీర్తి, గ్యాస్ ఎక్కువగా ఉత్పత్తి కావడం, పొట్ట ఉబ్బరంగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అడ్వాన్స్ స్టేజ్‌కు వెళ్లినట్లయితే అలసట, నిస్సత్తువగా ఉండటం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, వికారం, వాంతులు, ఏకాగ్రత లోపించడం, కుడివైపు పొట్టలో నొప్పి, కాలేయం వాపు వంటి లక్షణాలుంటాయి. మెడపైన, చంకల ప్రాంతంలో నల్లగా మారడం, కారణం లేకుండా నల్లగా మారడం, కలర్ తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఆల్కహాల్ ఎక్కువగా తాగే వారిలో... : పొట్ట ఉబ్బిపోవడం, నీరు చేరిపోవడం, కాళ్లు వాచిపోవడం, జాండిస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. కాలేయం పనిచేయడం మానేయడం, రక్తపు వాంతులు కావడం, నల్లటి రంగులో మల విసర్జన, అన్నీ మరిచిపోతుండటం, సిర్రోసిస్ ప్రారంభమై వ్యాపించడం జరుగుతుంది.

కొన్ని వ్యాధులు దీర్ఘకాలంపాటు వేధిస్తాయి. జీవితాన్ని నరక ప్రాయం చేస్తాయి. అటువంట వాటిలో హెపటైటిస్, కిడ్నీలో రాళ్ళు, నడుం నొప్పి, పైల్స్ వంటి సమస్యలు ముఖ్యమైనవి. ఇతర చికిత్సలు ఉపశమనాన్ని అంది స్తాయే తప్ప పూర్తిగా తొలగించవు. కానీ హోమియో మందులు శాశ్వత పరిష్కారాన్ని చూపుతాయి.

హోమియో చికిత్స

హెపటైటిస్ వైరస్‌ను సమర్థవంతంగా అడ్డుకునే చికిత్స హోమియో విధానంలో అందుబాటులో ఉంది. వైరల్‌లోడ్‌ను పూర్తిగా తగ్గించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడిపే అవకాశం దక్కుతుంది. ఫ్యాటీ లివర్ జీవప్రక్రియకు సంబంధించిన లోపం వల్ల ఏర్పడుతుంది. కాబట్టి జీవప్రక్రియలను దారిలో పెట్టగలిగితే వ్యాధి నుంచి సులభంగా బయటపడవచ్చు. జీవప్రక్రియలను గాడిలో పెట్టడానికి హోమియో మందులు అద్భుతంగా పనిచేస్తాయి.

కిడ్నీలో రాళ్లు

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి చాలా కారణాలున్నాయి. జన్యుపరంగా, ఇన్‌ఫెక్షన్‌ల వల్ల, ఇతర వ్యాధుల కోసం వాడుతున్న మందుల వల్ల, ఆహారపు అలవాట్ల వల్ల రాళ్లు ఏర్పడుతుంటాయి. శరీరంలో తయారయ్యే మలిన పదార్థాలన్నీ మూత్రం ద్వారానే బయటకుపోతాయి. మలినాలన్నీ కరిగిన స్థితిలో మూత్రం ద్వారా బయటకు వెళితే ఏ సమస్యా ఉండదు. అలా కాకుండా మూత్రం విసర్జన సాఫీగా జరగకపోతే గాఢత పెరిగిపోయి మలినాలు రాళ్లుగా ఏర్పడతాయి. సాధారణంగా కిడ్నీ స్టోన్స్ రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి కాల్షియం ఆక్సలేట్, యూరికాసిడ్. కొంతమందిలో శరీరతత్వం వల్ల కూడా రాళ్లు ఏర్పడతాయి. అంటే వారి శరీరంలో రాళ్లు తయారయ్యే పదార్థాలు ఎక్కువ మొత్తంలో మూత్రంలోకి విసర్జించబడుతాయి. అవి మూత్రంలో పేరుకుపోయి రాళ్లుగా మారతాయి.

లక్షణాలు : కిడ్నీలో ఏర్పడిన రాయి ఒక్కసారి మూత్రనాళంలో అడ్డుపడుతుంది. ఫలితంగా కిడ్నీలో వాపు వస్తుంది. తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మూత్రంలో రక్తం కూడా రావచ్చు. మూత్రవిసర్జన సమయంలో తీవ్రమైన నొప్పి వస్తుంటుంది. నొప్పి వెనక నుంచి ముందుకు విస్తరిస్తూ ఉంటుంది.

డాక్టర్ రవికిరణ్ (ఎం.డి., హోమియో)
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్
ఫోన్ : 7842 106 106
9032 106 106



హోమియో వైద్యం

మూత్రనాళంలో రాయి అడ్డుపడినట్లయితే హోమియో మందులు మూత్రనాళం వ్యాకోచం చెందేలా చేసి రాయి పడిపోయేలా చేస్తాయి. అంతేకాకుండా హోమియో మందులు శరీరతత్వాన్ని మార్చుతాయి. ఫలితంగా రాళ్ల తయారయ్యే అవకాశం తగ్గిపోతుంది.

నడుం నొప్పి

నడుము భాగంలో నొప్పి వస్తున్నట్లయితే లుంబార్ స్పాండిలోసిస్ అంటారు. నడుము నొప్పి మూలంగా ఏ పనీ చేసుకోలేకపోతారు. ఉదయం వేళ నొప్పి తీవ్రంగా ఉంటుంది. నొప్పి క్రమంగా నడుము నుంచి కాళ్లలోకి విస్తరిస్తుంది. అరుదుగా మూత్రవిసర్జనపై నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. లుంబార్ స్పాండిలోసిస్‌తో దీర్ఘకాలంగా బాధపడే వారిలో శృంగార సమస్యలు కూడా ఎదురవుతాయి. సరియైన భంగిమలో కూర్చోకుండా పని చేసే వారిలోనూ, గంటల తరబడి కూర్చుని పనిచేసే వారిలోనూ ఈ సమస్య వస్తుంది. కొందరిలో వెన్ను చివరి భాగంలో నొప్పి వస్తుంటుంది. దీన్ని సాక్రం పెయిన్(టేల్ పెయిన్) అంటారు.

హోమియో చికిత్స

నొప్పి ఏదైనా సమూలంగా తగ్గాలంటే హోమియో చికిత్స ఒక్కటే మార్గం. హోమియో మందుల ద్వారా మెడనొప్పి, నడుము నొప్పి, మోకాలు నొప్పిని పూర్తిగా దూరం చేయవచ్చు. వెన్నుపూసలో జరిగే మార్పులను నివారిస్తూ, కండరాలకు బలం చేకూరే విధంగా చికిత్స ఇవ్వడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

పైల్స్

పైల్స్ సమస్యతో బాధపడే వారి సంఖ్య తక్కువేమీ కాదు. కాకపోతే, సమస్య మరీ తీవ్రమై భరించలేని స్థితికి వస్తే కానీ , చాలా మంది డాక్టర్‌ను సంప్రదించరు. మహిళలు ఈ విషయాల్ని మరింత గుప్తంగా ఉంచుతారు. అందువల్ల తీవ్రమైన రక్తస్రావా నికి గురై రక్తహీనత సమస్యను కొని తెచ్చుకుంటారు. మలద్వారం పక్కన ఉండే దమనులు ఉబ్బిపోవడాన్నే అర్శమొలలు అంటారు. ఈ సమస్య ఉన్న వారిలో మల విసర్జన సమయంలో రక్తం పడుతుంది. కొన్నిసార్లు రక్తం మలంతో వస్తుంది.

హోమియో చికిత్స

పైల్స్‌కు సంబంధించిన వైద్యంలో హోమియోలో ఒక విలక్షణమైన విధానం ఉంది. ప్రత్యేకించి దెబ్బతిని వాచిపోయిన దమనులను తిరిగి పూర్వస్థితికి తెచ్చే సామర్థ్యం హోమియో మందులకు ఉంది. అందుకే ఇక్కడ పైల్స్ సమస్య శాశ్వతంగా తగ్గిపోతోంది.

భూమ్మీద పుడిశెడు ఉయ్యాలో

మొదటి భాగం

భూమ్మీద పుడిశెడు ఉయ్యాలో
బండారీ పోసి ఉయ్యాలో
భూదేవి నీ పాట ఉయ్యాలో
బుగ్గలై రాని ఉయ్యాలో
జగతి మీద చారెడు ఉయ్యాలో
చందురం పోసి ఉయ్యాలో
జలదేవి నీ పాట ఉయ్యాలో
జల్దీన రాని ఉయ్యాలో
పాపెట్ల శూరుడా ఉయ్యాలో
బాలవన్నె కాడ ఉయ్యాలో
దండమోయి దేవ ఉయ్యాలో
దండమోయి నీకు ఉయ్యాలో
నెత్తిమీద శూరుడా ఉయ్యాలో
నెల వన్నెకాడ ఉయ్యాలో
దండమోయి దేవ ఉయ్యాలో
దండమోయి నీకు ఉయ్యాలో
పారేటి నా గంగ ఉయ్యాలో
పాతాళదేవి ఉయ్యాలో
పాట నాకివ్వవూ ఉయ్యాలో
జలజల వారేటి ఉయ్యాలో
జల్దీల గంగమ్మ ఉయ్యాలో
గంగమ్మా నా పాట ఉయ్యాలో
జల్దీన రాని ఉయ్యాలో
పర్వతాన ఉండే ఉయ్యాలో
పాతాళమల్లు ఉయ్యాలో
బండారీ నాకివ్వు ఉయ్యాలో.

రెండవభాగం

బొట్టు వెట్టుకుంట ఉయ్యాలో
చుక్కన్నా మెరిసేటి ఉయ్యాలో
చక్కన్నీ తల్లీ ఉయ్యాలో
కురుచ బొమ్మల నడుమ ఉయ్యాలో
కుంకుమబొట్టు ఉయ్యాలో
కాపువరి బాలలు ఉయ్యాలో
వాకన్నె పడసులు ఉయ్యాలో
అందరితోటి గూడి ఉయ్యాలో
అక్కవ్వ ఎల్లెనే ఉయ్యాలో
ఏడుగురి తోడనే ఉయ్యాలో
అక్కవ్వ ఒక్కతే ఉయ్యాలో
అందరి గుల్లలు ఉయ్యాలో
మేదరి గుల్లలు ఉయ్యాలో
అక్కవ్వ గుల్ల ఉయ్యాలో
బంగారి గుల్ల ఉయ్యాలో
అందరితో కల్సి ఉయ్యాలో
అడవికి ఎల్లెనే ఉయ్యాలో
పెద్దలకు వచ్చె ఉయ్యాలో
పెత్తర ఆమాస ఉయ్యాలో
బాలల కచ్చిందే ఉయ్యాలో
బతుకమ్మ పండుగ ఉయ్యాలో
గుట్టుకు చేరిరే ఉయ్యాలో
గునుకపువ్వు తెంపిరి ఉయ్యాలో
చెట్టుకు చేరిరి ఉయ్యాలో
చేమంతి తెంపిరి ఉయ్యాలో
పోతపోతనే వాళ్లు ఉయ్యాలో
పోకపువ్వు తెంపే ఉయ్యాలో.

మూడవ భాగం

అన్ని పూవులు కల్సి ఉయ్యాలో
ఆనందం తోటి ఉయ్యాలో
పక్క చిక్కులు దీసే ఉయ్యాలో
ముత్యపు గుండెక్కి ఉయ్యాలో
ముని జలకామాడె ఉయ్యాలో.

నాల్గవ భాగం

పగడంపు గుండెక్కి ఉయ్యాలో
పై జలకమాడె ఉయ్యాలో
అవ్వలా ఓ యవ్వ ఉయ్యాలో
మమ్ముగన్న తల్లీ ఉయ్యాలో
పెద్దదినెకు ఉన్నది ఉయ్యాలో
చిక్కు చీరె ఉయ్యాలో



బంగారి బాలలు ఉయ్యాలో
గుల్లలు నింపిరి ఉయ్యాలో
గుల్లలు తీసుక ఉయ్యాలో
నెత్తిన వెట్టిరి ఉయ్యాలో
ఇంటికి బాలలు ఉయ్యాలో
చేరనే వచ్చిరి ఉయ్యాలో
అవ్వలా మా యవ్వ ఉయ్యాలో
మమ్ముగన్న తల్లీ ఉయ్యాలో
స్నానాలు వొయ్యవే ఉయ్యాలో
నూనెలు అంటవే ఉయ్యాలో
వెండిబిందెలు తీసుకొని ఉయ్యాలో
వేడి నీళ్లే వోసి ఉయ్యాలో
వేడి నీళ్లు చన్నీళ్లు ఉయ్యాలో
ఏడు రంధ్రాల నీళ్లు ఉయ్యాలో
సిద్దెల నూనె ఉయ్యాలో
సిరిగిన్నెల ఒంపనే ఉయ్యాలో
కుడి చెంపనంటే ఉయ్యాలో
మూరు చెంపనంటే ఉయ్యాలో
వెండి దువ్వెన వట్టె ఉయ్యాలో
వేయి చిక్కులు తీసే ఉయ్యాలో
పైడి దువ్వెన వట్టె ఉయ్యాలో
చిక్కు చీరె నాకు ఉయ్యాలో
కావాలె నాకు ఉయ్యాలో
నన్ను అడుగకు బిడ్డా ఉయ్యాలో
వదినెనే అడుగు ఉయ్యాలో
వదినే దగ్గరకు వోయి ఉయ్యాలో
చీరె అడుగవట్టె ఉయ్యాలో
ఆ వదినే అనవట్టె ఉయ్యాలో
చిక్కు చీరెమీద ఉయ్యాలో
చినుకు వడితే హక్కు ఉయ్యాలో
హక్కు నీ నెత్తురు ఉయ్యాలో
చుక్క బొట్టు వెడుదు ఉయ్యాలో
ఆ చీర తీసింది ఉయ్యాలో
మరదలికి ఇచ్చింది ఉయ్యాలో
అందమూ సక్కగా ఉయ్యాలో
చీరెలు గట్టెనే ఉయ్యాలో
పెసరగాయ బబ్బెర్లు ఉయ్యాలో
పెయినిండా సొమ్ము ఉయ్యాలో
కందికాయ బబ్బెర్లు ఉయ్యాలో
కాళ్ళ కడియాలు ఉయ్యాలో
అన్ని సొమ్ముల మీద ఉయ్యాలో
ఆది బన్నసరమూ ఉయ్యాలో.

ఐదవ భాగం

బతుకమ్మ పట్టుకొని ఉయ్యాలో
బయలు దేరినారె ఉయ్యాలో
పారేటి గంగలో ఉయ్యాలో
బతుకమ్మను ఇడిసిరి ఉయ్యాలో
పసులకాడి బాలలు ఉయ్యాలో
పలుగాకులోయి ఉయ్యాలో
హక్కు చీరెనే ఉయ్యాలో
అంతా నానిపాయె ఉయ్యాలో
సిన్నవాయె హక్కుఉయ్యాలో
పొన్న పూవోలె ఉయ్యాలో
చీరిపాయె హక్కు ఉయ్యాలో
చీర పూవువోలె ఉయ్యాలో
ఇంటికి అక్కవ్వ ఉయ్యాలో
చేరవచ్చెనే ఉయ్యాలో
ఆ చీర జూసనే ఉయ్యాలో
వదినె కండ్లతోటి ఉయ్యాలో
అందరి పెద్దోడు ఉయ్యాలో
రామన్నను పిలిచే ఉయ్యాలో
మీ చెల్లె నిందలు ఉయ్యాలో
మనమూ మెయ్యరాదు ఉయ్యాలో
చంపవోయి నీవు మీ చెల్లెను ఉయ్యాలో
చెల్లెను తీసుకొని ఉయ్యాలో
అడవికి వెళ్లెను ఉయ్యాలో
అడవిల ఉన్నాడు ఉయ్యాలో
అంధకారి బాపనయ్య ఉయ్యాలో
కత్తిని జూసింది ఉయ్యాలో
పరుగులూ వెట్టింది ఉయ్యాలో.

ఆరవ భాగం

భయపడకు బాల ఉయ్యాలో
గుబులు పడకు బాల ఉయ్యాలో
బాపనయ్యతో బాల ఉయ్యాలో
ఇంటికి చేరింది ఉయ్యాలో
చెల్లెలు జాడలు ఉయ్యాలో
తల్లి అడుగవట్టె ఉయ్యాలో
పొద్దులు వాయె ఉయ్యాలో
చెల్లెలేది ఉయ్యాలో
వస్తదే నా తల్లీ ఉయ్యాలో
ఆరాటం జేయకు ఉయ్యాలో
బాపనయ్య వెంటనే ఉయ్యాలో
చెల్లెలు చేరవచ్చే ఉయ్యాలో
అప్పుడు చెల్లెలు ఉయ్యాలో
అవ్వలా నాయమ్మ ఉయ్యాలో
అన్న కత్తులు దీసె ఉయ్యాలో
కనుగుడ్ల కోసమని ఉయ్యాలో
భయపడి నేను ఉయ్యాలో
బాపనయ్యను జేరితి ఉయ్యాలో.

సేకరణ:
శ్రీమతి బి. కళాగోపాల్;
నిజామాబాద్

చిన్నది సీతమ్మ ఉయ్యాలో

చిన్నది సీతమ్మ ఉయ్యాలో
కొప్పులు చక్కని ఉయ్యాలో
రామన్న పంపిండు ఉయ్యాలో
రాగిదే దువ్వెన ఉయ్యాలో
వల్లనని సీతమ్మ ఉయ్యాలో
మల్ల పంపింది ఉయ్యాలో
ఒప్పుకున్న ఒడ్డానం ఉయ్యాలో
పంపెనే రాముడు ఉయ్యాలో
చాలునని సీతమ్మ ఉయ్యాలో
సంతోష పడే ఉయ్యాలో
పచ్చని పల్లకి ఉయ్యాలో
పందిట్లో నిలిపి ఉయ్యాలో
రాముడు సీతమ్మ ఉయ్యాలో
దారి బయిలెల్లిరి ఉయ్యాలో

దారి బయిలెల్లిన చోట ఉయ్యాలో
పారిజాత పూలు ఉయ్యాలో
పారిజాత పూలు ఉయ్యాలో
నాకు కావాలి నాధ ఉయ్యాలో
మనది కాదు తోట ఉయ్యాలో
మణ్యవారిదమ్మ ఉయ్యాలో
మణ్యవారితోటయితే ఉయ్యాలో
మనకేమి భయము ఉయ్యాలో
కట్టింది కొచీర ఉయ్యాలో
కాశ పోసింది ఉయ్యాలో
తొడిగిన రవికను ఉయ్యాలో
బిగ్గిత ముడివేసి ఉయ్యాలో
మట్టె కదలకుండా ఉయ్యాలో
దునికింది ఆ తోట ఉయ్యాలో

కొమ్మ విరగకుండా ఉయ్యాలో
వంచింది ఆ మండ ఉయ్యాలో
ఆకు రాలకుండా ఉయ్యాలో
తెంపింది ఆ పూలు ఉయ్యాలో
గాజులు జల్లుమని ఉయ్యాలో
జారింది ఆ పూవు ఉయ్యాలో
తోటవారొచ్చిరి ఉయ్యాలో
త్రోవలో నిలిచిరి ఉయ్యాలో
తోటల ఉన్నవారు ఉయ్యాలో
ఎవరమ్మ మీరు ఉయ్యాలో
శ్రీరాముల భార్యను ఉయ్యాలో
సీతను నేను ఉయ్యాలో
మీ అత్త పేరేమి ఉయ్యాలో
మీ మామ పేరేమి ఉయ్యాలో
మా అత్త కౌసల్య ఉయ్యాలో
మా మామ దశరథుడు ఉయ్యాలో
మీ తల్లి పేరేమి ఉయ్యాలో

మీ తండ్రి పేరేమి ఉయ్యాలో
మా తల్లి భూదేవి ఉయ్యాలో
మా తండ్రి జనకుడు ఉయ్యాలో
అట్లయితే మా ఇంటి ఉయ్యాలో
పెద్ద కోడలు వమ్మ ఉయ్యాలో
శివ శివ ఈ తోట ఉయ్యాలో
శిక్ష అయిపోను ఉయ్యాలో
భగభగ ఈ తోట ఉయ్యాలో
భగ్గున మండు ఉయ్యాలో
హర హర ఈ తోట ఉయ్యాలో
అగ్ని అయిపోను ఉయ్యాలో
దోమలకు ఈ తోట ఉయ్యాలో
దొడ్డి అయిపోను ఉయ్యాలో
ఈగలకు ఈ తోట ఉయ్యాలో
ఇల్లు అయిపోను ఉయ్యాలో
పుట్టిన ఈ జనులు ఉయ్యాలో
ముట్టక పోవును ఉయ్యాలో.

శ్రీకర జయకర ఉయ్యాలో

శ్రీకర జయకర ఉయ్యాలో
శ్రీ వెంకటేశ్వర ఉయ్యాలో
వందనములు స్వామి ఉయ్యాలో
ఓ శ్రీనివాస నీకు ఉయ్యాలో
శంఖచక్రదారి ఉయ్యాలో
శత వందనాలు ఉయ్యాలో
వేద వైద్యము నీకు ఉయ్యాలో
వేల దండములు ఉయ్యాలో
ఏడు కొండల వాడ ఉయ్యాలో

ఓ వెంకటేశ్వర ఉయ్యాలో
అలువేలు మంగమ్మ ఉయ్యాలో
ఆశీర్వదించమ్మ ఉయ్యాలో
సర్వలోక నాథ ఉయ్యాలో
శాంతి స్వరూపుడా ఉయ్యాలో
వెన్నవంటి మనసు ఉయ్యాలో
వెంకన్న నీదిరా ఉయ్యాలో
వేయి జన్మల కైన ఉయ్యాలో
నిన్ను పూజింతురా ఉయ్యాలో

అవతార పురుషుడా ఉయ్యాలో
ఆదరించుమయ్య ఉయ్యాలో
ఆదరించుమయ్య ఉయ్యాలో
నీ దరి చేరుదుము ఉయ్యాలో
కాపాడు నా తండ్రి ఉయ్యాలో
కరుణాల వాడా ఉయ్యాలో
సకల సౌభాగ్యములు ఉయ్యాలో
కలిగించు స్వామి ఉయ్యాలో
చక్కగానే ఒప్పు ఉయ్యాలో
స్వామి దర్శనములు ఉయ్యాలో
ఏడు కొండలపైన ఉయ్యాలో

వెలసిన ఓ తండ్రి ఉయ్యాలో
వెంకటచలం మీద ఉయ్యాలో
వెలసిన ఓ స్వామి ఉయ్యాలో
చూసిన వారికి ఉయ్యాలో
పుణ్యంబు చేకూర్చు ఉయ్యాలో
గోదాన పలములు ఉయ్యాలో
భూదాన ఫలములు ఉయ్యాలో
చేసినంత పలము ఉయ్యాలో
చేకూరునింకను ఉయ్యాలో.

సేకరణ: **కొమ్మిడి సరోజన,**
సెంటినరీ కాలనీ, కరీంనగర్

ఒక్కొక్క పూవు తెంచి బతుకమ్మ

ఒక్కొక్క పూవు తెంచి బతుకమ్మ
వంద వర్ణాలతో బతుకమ్మ
గట్టు గట్టున పూతెంచి బతుకమ్మ
గంపనిండా పూలాయె బతుకమ్మ
ఏరేరి పూవు గూర్చి బతుకమ్మ
ఎంత ఎత్తుకు పెరిగె బతుకమ్మ
పెద్ద చిన్న వచ్చి బతుకమ్మ
ఆటపాట సంబరమాయె బతుకమ్మ
ఊరంత పండగాయె బతుకమ్మ
ఊరు చల్లగుండాలి బతుకమ్మ
ఊరంత వెలుగివ్వాలి బతుకమ్మ
వానలే కురవాలి బతుకమ్మ
పంటలే పండాలి బతుకమ్మ
కరువులే పోవాలి బతుకమ్మ
సిరులే కురువాలి బతుకమ్మ
చెరువులే నిండాలి బతుకమ్మ
చెరువులో వెన్నెలై వెలగాలి బతుకమ్మ.

సేకరణ: **దూత సరితా రామకృష్ణ,**
గరిడేపల్లి



రాముడు సీతమ్మ ఉయ్యాలో

రాముడు సీతమ్మ ఉయ్యాలో
రథమెల్లిపోంగ ఉయ్యాలో
పారిజాతంబులు ఉయ్యాలో
పరిమళం బొందేను ఉయ్యాలో
పోవయ్య రామయ్య ఉయ్యాలో
తేవయ్య పూలు ఉయ్యాలో
మన తోట కాదు ఉయ్యాలో
మన్నెవారి తోట ఉయ్యాలో
మన్నెవారిదైతే ఉయ్యాలో
మనకేమి భయము ఉయ్యాలో
దుంకెనే సీతమ్మ ఉయ్యాలో
దుమ్ము లేవకుండా ఉయ్యాలో
వంచెనే ఆ కొమ్మ ఉయ్యాలో
చెట్టు కదలకుండా ఉయ్యాలో
తెంపెనే ఆ పూలు ఉయ్యాలో
రెమ్మ కదలకుండా ఉయ్యాలో
తోటలున్న వారు ఉయ్యాలో
మీరెవరమ్మ ఉయ్యాలో
దశరథ కోడల్ని ఉయ్యాలో
శ్రీరామభార్యని ఉయ్యాలో
అట్లైతే మా ఇంటి ఉయ్యాలో
పెద్ద కోడలివి ఉయ్యాలో
శివశివ ఈ పూలు ఉయ్యాలో
శివ్బయి పోను ఉయ్యాలో
హరహర ఈ పూలు ఉయ్యాలో
ఆగ్గైపోవును ఉయ్యాలో
పిల్లలు ఈ పూలు ఉయ్యాలో
ముట్టకపోని ఉయ్యాలో
దేవుడికి ఈ పూలు ఉయ్యాలో
ఎక్కకపోని ఉయ్యాలో
ముత్తయిదువులు ఉయ్యాలో
పెట్టకపోని ఉయ్యాలో
జయజయ గౌరమ్మ ఉయ్యాలో
జయము నీకమ్మ ఉయ్యాలో
జయజయ శార్వాణీ ఉయ్యాలో
జయపంకజపాణి ఉయ్యాలో.

ఆకాశమునందు వలలో

ఆకాశమునందు వలలో
అల్లేను మేఘములు వలలో
మేఘముల నడుమ వలలో
మేలైన కాంతి వలలో
అందున గౌరమ్మ వలలో
ఆనందము ఒప్ప వలలో
గౌరమ్మ వెనకాల వలలో
గౌరీశుడు కలడు వలలో
ఆ దేవదంపతులు వలలో
బోధించిరి ఇట్లు వలలో
సతులారా మీరు వలలో
సద్బోధగ వినుడి వలలో
అత్తమామల సేవ వలలో
అందెలు గజ్జెలు వలలో
చుట్టాలపై ప్రేమ వలలో
పట్టా గొలుసులు వలలో
భర్తపై మీ ప్రేమ వలలో
బంగారు గొలుసులు వలలో
దేశాభిమానంబు వలలో
వజ్రపు కమ్మలు వలలో
పిల్లలకు మీరు వలలో
సదువులు చెప్పండి వలలో
సదువుల వలన వలలో
జ్ఞానంబబ్బేను వలలో
ఈ సొమ్ములు మీరు వలలో
ఇంపుగా దాల్చండి వలలో
అని యిట్లు తెల్పిరి వలలో
అటు మాయమైరి వలలో
మాయమైన చోట వలలో
మల్లెలు కురిసేను వలలో
మల్లెమొగ్గలను వలలో
పిడికిటా నింపి వలలో
బతుకమ్మను పేర్చి వలలో
బయలున పెట్టించి వలలో
సుందరవతులెల్ల వలలో
చుట్టూర నిలుచుండి వలలో
ఆటలు ఆడిరి వలలో
పాటలు పాడిరి వలలో
ఆటపాటలకు మెచ్చి వలలో
ఆనందమొచ్చి వలలో
గౌరమ్మ వరమిచ్చే వలలో
కాంతలందరికి వలలో
వరములు గొనిపోయి వలలో
వల్లభునకు చూపి వలలో
మెప్పులు పొందిరి వలలో
వప్పుల కుప్పాలు వలలో.

సేకరణ: **వై. వసంత,**
దౌల్తాబాద్

శ్రీ గురుచరణముల్ ఉయ్యాలో

శ్రీ గురుచరణముల్ ఉయ్యాలో
చిత్తములో నిల్పి ఉయ్యాలో
సాంఖ్యంబు గనవలే ఉయ్యాలో
చక్కని మనసులో ఉయ్యాలో
ఆధార చక్రంబు ఉయ్యాలో
ఆధిగణపతి ఉండు ఉయ్యాలో
కింకిణీ నాధంబు ఉయ్యాలో
కుంకుమ వర్ణంబు ఉయ్యాలో
చతుర్ధళములుండు ఉయ్యాలో
ఆరువందల పూజా ఉయ్యాలో
వాని దాటిపోతే ఉయ్యాలో
స్వాదిష్టముండునే ఉయ్యాలో
బ్రహ్మాయు అధిపతి ఉయ్యాలో
ఆరు ధళములుండు ఉయ్యాలో
ఆరువేల పూజా ఉయ్యాలో
శ్వేత వర్ణము నుండు ఉయ్యాలో
జ్ఞానశక్తి ఉండు ఉయ్యాలో
విష్ణుదేవుడు గలడు ఉయ్యాలో
శ్యామల వర్ణము ఉయ్యాలో
వేణునాదము గలదు ఉయ్యాలో
ఆరువేల జపము ఉయ్యాలో
ఆనందమాయెనే ఉయ్యాలో
అతని దాటిపోతే ఉయ్యాలో
అనహతి ఒకడుండు ఉయ్యాలో
ద్వాదశ ధళములు ఉయ్యాలో
వాంతిని భవుకాంతి ఉయ్యాలో
శంఖనాదము గలదు ఉయ్యాలో
అధిపతి రుద్రుండు ఉయ్యాలో
ఆరువేల జపము ఉయ్యాలో
అతని దాటిపోతే ఉయ్యాలో
కంఠస్థానము గలదు ఉయ్యాలో
షోడష ధళములు ఉయ్యాలో
ధూమ్ర వర్ణము గలదు ఉయ్యాలో
మేఘనాధంబున ఉయ్యాలో
వేయి జపము లాయే ఉయ్యాలో
సదాశివుడమ్మా ఉయ్యాలో
అతని దాటిపోతే ఉయ్యాలో
ఆగ్నేయముగాది ఉయ్యాలో
రెండు ధళములు గలవు ఉయ్యాలో
మాణిక్యముల కాంతి ఉయ్యాలో
సరస్వతీదేవి ఉయ్యాలో
అధిపతి గలదమ్మా ఉయ్యాలో
వేయి జపములమ్మా ఉయ్యాలో
ప్రణవనాథము మ్రోగి ఉయ్యాలో
ఆదియు దాటిపోతే ఉయ్యాలో
పాలభాగము కలదు ఉయ్యాలో
చిత్రవర్ణము నుండు ఉయ్యాలో


ఫొటోగ్రఫీ: భరత్ భూషణ్

ఝుంకారనాధంబు ఉయ్యాలో
వేయి జపములాయే ఉయ్యాలో
సద్గురుడు గలడమ్మా ఉయ్యాలో
హరిసేవలు జేసి ఉయ్యాలో
మాయదాటవలెను ఉయ్యాలో
మట్టిబొమ్మలవంటి ఉయ్యాలో
మాయశరీరాలు ఉయ్యాలో
చిల్లులు బోయితేనే ఉయ్యాలో
మళ్లీ అక్కరకు రావు ఉయ్యాలో
ఇట్టి ఘటమును మనకు ఉయ్యాలో
దుఃఖమేటికి అక్కడ ఉయ్యాలో
మీ కలు దెలిసియు ఉయ్యాలో
జ్ఞానము తెలియవలె ఉయ్యాలో
జనన మరణము లేని ఉయ్యాలో
పరిపూర్ణమొకటమ్మా ఉయ్యాలో
పలుకలేదు చూడు ఉయ్యాలో
పరగరూపము గాదు ఉయ్యాలో
పెద్దలంత తెలిసి ఉయ్యాలో
దాటిపోయినారమ్మా ఉయ్యాలో
ధరణి శింగ పటము ఉయ్యాలో
దుర్గయ్య గురుమూర్తి ఉయ్యాలో
దాస నారాయణ ఉయ్యాలో
దాసోహమనే నమ్మా ఉయ్యాలో
శ్రీ గురుణి చరణములు ఉయ్యాలో
చిత్తములో నిల్పి ఉయ్యాలో.

సేకరణ: **వన్నెల్‌దాస్ అఖిల**
అర్మూర్








'నీలాకాశాన్ని సిబ్బిగా మలచి 'సింగిడి'ని పూల వరుసలుగా పేర్చి ప్రకృతినే దేవతగా పూజించే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో మరెక్కడా లేని రీతిలో తెలంగాణకే ప్రత్యేకమైన రంగురంగుల పూలపండుగ ఇది.

- 'బతుకమ్మ' అంటే బతుకుదెరువును మెరుగు పరిచే అమ్మ అని అర్థం. ప్రకృతి నుంచి సేకరించిన పూలను తిరిగి ప్రకృతికే సమర్పించడం బతుకమ్మ పండుగ విశిష్టత. విభిన్నమైన పూలతో బతుకమ్మను చేసి, పూజించి తెలంగాణ ఆడపడుచులు ఆనందోత్సాహాలతో, సంప్రదాయంగా, వేడుకగా జరుపుకునే పూల పండుగ ఇది.
- తొమ్మిది రోజుల పాటు తెలంగాణ అంతటా ఒక జాతరలా సాగే ఈ పండుగ మన వాకిట్లో బతుకుతెరువును ఆవిష్కరిస్తుంది. ఆటా పాటలతో మనల్ని సేద తీరుస్తుంది. జీవన సంబురాన్ని ఆవిష్కరిస్తుంది.
- తెలంగాణ సాంస్కృతిక జీవన వైవిధ్యం ఇతర ప్రాంతాలకు భిన్నం. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైన పండుగ ఇది. వర్షాకాలం ముగిసి జలవనరులు సమృద్ధిగా నిండి, పూలు బాగా వికసించే కాలంలో బతుకమ్మ పండుగ వస్తుంది.
- తంగేడు, గునుగు, కట్ల, గుమ్మడి, గన్నేరు, రుద్రాక్ష, బంతి, చేమంతి, బీర, కాకర వంటి పూలతో బతుకమ్మలను అందంగా పేర్చుతారు. పేర్చిన పూల మధ్య, గుమ్మడిపూల మధ్యలో ఉండే పుప్పొడి లేదా పసుపు ముద్దను (గౌరీదేవిని) ఉంచి, పక్కన మట్టి ప్రమిదలో దీపాన్ని, అగరవత్తులను వెలిగించి పూజిస్తారు. బతుకమ్మ పండుగన్ని రోజులు పల్లెలు పట్నాలు, పూలవనాలవుతాయి.
- ఎంగిలిపూల బతుకమ్మతో తెలంగాణ అంతటా బతుకమ్మ పండుగ మొదలవుతుంది. ప్రకృతితో మమేకమై ఆటపాటలతో, ఆనందోత్సాహలతో ఈ పండుగను జరుపుకుంటారు. పండుగ నాటికే ప్రకృతి అంతా పూలవనంగా మారుతుంది. ప్రకృతిలో సేకరించిన పూలను ప్రకృతికే సమర్పించడం అనే ఉద్దేశ్యంతో బతుకమ్మలను నీటిలో విడిచి పెడుతారు.
- బతుకమ్మ అంటే కేవలం ఆట మాత్రమే కాదు. పాట కూడా. పాట లేని పండుగను ఊహించలేం. అందుకే ఈ పాటల పుస్తకం. అయితే, పాటలన్నీ తెలంగాణ బిడ్డల కష్టసుఖాల కలబోతగా చెప్పవచ్చు. చరిత్ర, సంస్కృతిల మేలు కలయికగానూ పేర్కొనవచ్చు. ఒక పరంపరాగతంగా అందుతున్న అపూర్వ నిధిగానే దీనిని భావించాలి.
- బతుకమ్మ పండగ అంటేనే ఒక సంబురం. ఏ పండుగకు కలవకున్నా ఈ పండుగకు చిన్ననాటి స్నేహితులంతా కలుస్తారన్న నమ్మకం. దీంతో ఆడపిల్లలు తప్పకుండా పుట్టింటికి వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. అత్తగారింట్లో వుండే ప్రతి ఆడపిల్లా ఎప్పుడు పుట్టింటికి వెళ్తానా? పుట్టింటి నుంచి పిలుపు ఎప్పుడు వస్తుందా? తనను తీసుకు వెళ్ళడానికి పుట్టింటి వారు ఎప్పుడు వస్తారా? అని తప్పక ఎదురు చూస్తుంటుంది.
- ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో సీమాంధ్ర పాలకులు ఇక్కడి ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసినట్లే పండుగలనూ నిర్లక్ష్యం చేశారు. అయితే, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో బతుకమ్మ ఉద్యమంలో భాగమై ఊరేగింది. ఎక్కడ ఏ చిన్న సభ, ర్యాలీ జరిగినా బతుకమ్మ ఉండాలే అనేంతగా ఒక బ్రాండ్ బతుకమ్మ దక్కించుకుంది. సాంస్కృతిక పునరుజ్జీవనంలో బతుకమ్మ విశిష్టమైన పాత్ర నిర్వహించింది. ఈ క్రమంలో 'తెలంగాణ జాగృతి' కృషి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కేవలం తెలంగాణలోనే కాక ఇప్పుడు బతుకమ్మ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నదంటే అది జాగృతి సాధించిన విజయం అని తెలిసిందే.
- తెలంగాణ ఉద్యమం ఆరంభమయ్యాక బతుకమ్మ పాటలు కూడా ఉద్యమ పాటలయ్యాయి. ఎక్కడ ఏ ఉద్యమ కార్యక్రమం జరిగినా బతుకమ్మలు, బోనాలు తప్పకుండా ఉండాల్సిందే. అక్కడ చేరిన ఆడపడుచులు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడాల్సిందే అన్న రీతిలో బతుకమ్మ ఉద్యమంలో బాగమైంది. ఇప్పటికీ పలు అధికారిక సమావేశాల్లో బతుకమ్మలతో స్వాగతం పలకడం ఆనవాయితీగా మారింది.



2017

పిడపర్తి వారి

తెలుగు పంచాంగ క్యాలండర్

మోహన్ పబ్లికేషన్స్, రాజమండ్రి

విజయనగరం పిడపర్తి వారి క్యాలండర్

శ్రీ దుర్ముఖనామ సంవత్సర పుష్య శు.తదియ లగాయతు మాఘ శు.చవితి వరకు

శాలిశకం 1938 పుష్య 11నుండి మాఘ11వరకు

2017 JANUARY జనవరి

	సూ.ఉ.	సూ.అ.
1	6.34	5.38
8	6.37	5.43
15	6.37	5.47
22	6.38	5.52

SUN ఆది సా.దు. 4-09ల4-53 రాకా.సా.4-16ల5-38	**1** శు.తదియ మ 3.33 శ్రవణం సా 4.01 రావ8.09ల9.48కు	**8** దశమి ఉ 7.53 ఏకాదశి తె5.03భరణి ప12.27రావ11.22ల12.49	**15** తదియ ప11.39 మఘ రా 10.43 పవ10.49ల12.24	**22** దశమి రా 10.00 విశాఖ ప 11.03 మవ 3.32ల5.20	**29** విదియ తె 5.25 ధనిష్ఠ రా 11.03 తెవ 6.15 ల
MON సోమ ప.దు.12-29ల1-13 మ.దు.2-42ల3-26 రాకా.ఉ7-57ల9-21	**2** చవితి మ 3.51కు ధనిష్ఠ సా 4.51కు రావ 12.11ల1.49కు	**9** ద్వాదశి రా 2.01 కృత్తిక ప 10.17 రావ12.43ల2.10	**16** చవితి ప 11.15 పూర్వఫల్గుని రా11.17 ఉవ 6.55 ల 8.33	**23** ఏకాదశి రా 12.22 అనూరాధ ప1.56 రావ8.08 ల 9.55	**30** తదియ తె4.44 శతభిషం రా11.04 శేవ ఉ7.51కు తెవ5.23ల
TUE మంగళ పదు:8-50ల9-34 రాదు.10-50ల11-34 రాకా.ఉ2-54ల4-17	**3** పంచమి మ 3.43 శతభిషం సా 5.17 రావ11.41ల1.17	**10** త్రయోదశి రా10.54 రోహిణి ఉ7.56మృగశిర తె5.33పవ12.59ల2.25	**17** పంచమి ప 11.39 ఉత్తరఫల్గుని రా12.37 ఉవ 6.53 ల 8.35	**24** ద్వాదశి రా 2.23జ్యేష్ఠ సా 4.33 రావ1.18ల 3.03దిర్భవ రా9.46 ల	**31** చవితి రా 3.41 పూర్వాభాద్ర రా10.45 శేవ.ఉ 6.58 కు
WED బుధ పదు.11-45ల12-29 రాకామ12-08ల1-31	**4** షష్ఠి మ 3.06 పూర్వాభాద్ర సా5.15 రావ 2.39 ల 4.13	**11** చతుర్దశి తె 7.52 ఆర్ద్ర రా 3.17 పవ1.09 ల 2.36	**18** షష్ఠి ప 12.49 హస్త రా 2.38 పవ 9.43ల11.27తిథిసప్తమి	**25** త్రయోదశి రా 3.57మూల సా6.46 సావ5.01 ల6.46 తెవ 5.04ల పాతమధ్య రా10.24	
THU గురు పదు.10-17ల11-01; మదు.2-43ల3-27 రాకామ1-32ల2-55	**5** సప్తమి ప 2.01ఉత్తరా భాద్ర సా4.45 తెవ 4.14 5.46కుతిథి(7+8)ద్వయం	**●12** పూర్ణిమ సా 5.04 పునర్వసు రా1.20 మవ 2.19ల3.47	**19** సప్తమి మ2.38 చిత్తతె5.11పవ11.29 ల1.15 శూన్యతిథి	**26** చతుర్దశి తె5.02పూర్వాషాఢ రా8.32శేవ ఉ6.47కు తెవ 4.58ల పాతావ్య రా3.40	
FRI శుక్ర పదు.8-49ల9-33; మదు.12-31ల1-15 రాకా.ప10-45ల12-09	**6** అష్టమి ప 12.25 రేవతి మ 3.45 వర్జ్యములేదు	**13** బ.పాడ్యమి ప2.40 పుష్య రా11.49పవ8.50ల10.20 తిథి(1+2)ద్వయం	**20** అష్టమి సా 4.55 స్వాతి పూర్తి పవ11.27 ల 1.15	**○27** అమావాస్య తె5.37ఉత్తరా షాఢ రా9.49శేవఉ6.39 రావ1.57ల3.36కు	
SAT శని ఉదు.6-36ల8-05కు రాకాఉ.9-22ల10-46	**7** నవమి ప 10.22 అశ్విని ప 2.18 పవ10.32 ల 12.02రావ11.09ల12.37	**14** విదియ ప12.49 ఆశ్రేష రా 10.55 పవ 12.08ల1.40కు	**21** నవమి సా 7.27 స్వాతి ప 8.03 పవ 2.20 ల 4.08	**28** మాఘశు.పాడ్యమి తె5.44 శ్రవణంరా10.39 రావ2.43 ల 4.21కు	

పండుగలు

1 ఆంగ్లసంవత్సరాది
6 ఎసిఫని
8 స్మార్తలకు ముక్కోటి ఏకాదశి
9 శ్రీవైష్ణవమాధ్వఏకాదశి
10 ఫతిహయాజ్‌దహమ్
13 భోగి
14 మకర సంక్రాంతి
15 కనుమ
16 ముక్కనుము, బొమ్మలనోముప్రా.
23 మతత్రయ ఏకాదశి
26 మాసశివరాత్రి గణతంత్ర దినోత్సం
27 సర్వేఅమావాస్య (చొల్లంగి)

కార్తులు :
10 ఉత్తరాషాఢకార్తి రా 1.07
23 శ్రవణకార్తి రా 3.28

బ్రహ్మశ్రీ పిడపర్తి వీరేశ్వరశాస్త్రి మరియు సోదరులచే రచించబడినది. పొడగట్లపల్లి - 08855-256064, 9490879850, 9299651639

శ్రీ దుర్ముఖ నామ సం॥ మాఘశు. పంచమి నుండి ఫాల్గునశు.విదియ

శాలిశకం1938 మాఘ12నుండిఫాల్గుణ9 వరకు

2017 FEBRUARY ఫిబ్రవరి

	సూ.ఉ.	సూ.అ.
1	6.36	5.56
8	6.34	6.00
15	6.31	6.03
22	6.27	6.06

SUN ఆది సా.దు.4-28ల5-14 రాకా.సా4-33ల5-57	కార్తులు : 5 ధనిష్టకార్తె తె 6.33 19 శతభిషం కార్తె ప 11.10	**5** నవమి సా 6.30 కృత్తిక సా 5.07 శేవ ఉ7.23 వైపాప12.48లరా8.51	**12** విదియ తె 4.42 కు మఘ ప 8.39 సావ 4.46ల6.23	**19** అష్టమి మ 2.18 అనూరాధ రా10.06 తెవ4.21ల6.08కు	**26** అమావాస్య రా 8.28 ● ధనిష్ఠ ఉ 7.06 పవ2.20ల3.55
MON సోమ మ.దు.12-40ల1-26 మ.దు.2-57ల3-43 రాకాప7-59ల9-26		**6** దశమి సా4.10రోహి ప3.29పవ8.2ల9.32 రావ 8.42ల 10.12	**13** తదియ తె 4.57 పూర్వఫల్గుని ప8.59 సావ4.29ల6.09కు	**20** నవమి సా 4.41 జ్యేష్ఠ రా 12.53 వర్జ్యములేదు	**27** ఫాల్గునశు.పాడ్యమిసా7.06 శతభిషంఉ6.49పూర్వా.తె 5.57పవ12.59ల2.31కు
TUE మంగళ పదు:8-51ల9-37 రాదు.11-02ల11-48 రాకా.మ3.09ల4.35		**7** ఏకాదశి ప1.48 మృగశిర ప1.49 రావ9.40ల11.10 తిథి(11+12)ద్వయం	**14** చవితి తె 5.52 ఉత్తరఫల్గుని ప9.57 సావ6.29ల8.11కు	**21** దశమి సా 6.46మూల రా3.17పవ 9.41ల11.27 రావ 1.31 ల 3.17	**28** విదియ సా 5.21 ఉత్తరాభాద్ర తె4.43 పవ3.03ల4.34
WED బుధ పదు.11-54ల 12-39 రాకా.మ12-17ల1-42	**1** పంచమి తె 4.20 ఉత్తరాభాద్ర రా10.06 పవ 8.05 ల 9.39	**8** ద్వాదశి ప 11.30 ఆర్ద్ర ప 12.13 రావ 11.30ల1.00	**15** పంచమిపూర్తి హస్త ప 11.32 రావ 8.15ల10.00	**22** ఏకాదశి రా 8.20 పూర్వాషాఢ తె 5.11 పవ 1.38ల3.22కు	**పండుగలు** 1 శ్రీపంచమి 3 రథసప్తమి 4 భీష్మాష్టమి 7 మతత్రయ (భీష్మ) ఏకాదశి(అంతర్వేది) 12 కుంభ సంక్రమణం సెప్టాగెసిమాఆదివారం 14 వాలెంటైన్స్‌డే 18 మీనాయనం 22 మతత్రయ ఏకాదశి 24 మహాశివరాత్రి 26 ష్రోవ్ సన్‌డే చొల్లంగి అమావాస్య 28 చంద్రదర్శనం
THU గురు పదు.10-23ల11-08; మదు.2-56ల3-41 రాకా.మ1-42ల3-07	**2** షష్ఠి రా 12.42 రేవతి రా 9.11 పవ 9.38ల11.10	**9** త్రయోదశి ప9.22 పునర్వసు ప10.48 సావ 6.25ల7.57	**16** పంచమి ఉ 7.24 చిత్త ప 1.41 సావ 7.54ల 9.40	**23** ద్వాదశి రా 9.19 ఉత్తరాషాఢ పూర్తి పవ1.37ల3.18కు	
FRI శుక్ర పదు.8-52ల9-37; మదు.12-40ల1-25 రాకా.ప10-51ల12-17	**3** సప్తమి రా 10.50అశ్వి రా 8.02 సావ 4.14ల 5.45తెవ5.05ల6.35	**10** ○ చతుర్దశి ఉ7.31పూర్ణిమ తె6.03పుష్యమి ప 9.39 రావ10.03 ల 11.36	**17** షష్ఠి ప 9.26 స్వాతి సా4.18 రావ10.34ల 12.22వృషపసా4.46లరా12.12	**24** త్రయోదశిరా 9.39కు ఉత్తరాషాఢ ఉ 6.30 పవ10.37ల12.16	
SAT శని ఉదు.6-35ల8-06 కు రాకా.ప9-26ల10-51	**4** అష్టమి రా 8.45 భరణి సా 6.39 తెవ 5.53 ల	**11** బ.పాడ్యమి తె5.05 ఆశ్రేష ప 8.54 రావ 8.47ల10.22	**18** సప్తమి ప 11.48 విశాఖ సా 7.10 రావ 11.39ల1.27	**25** చతుర్దశి రా 9.21 శ్రవణం ఉ 7.11 పవ11.12ల12.48	

శ్రీ దుర్ముఖ నామ సం॥ఫాల్గుణశు.తదియ
నుండి శ్రీహేవళంబి నామసం॥చైత్ర.శు.చవితి
శాలిశకం1938 ఫాల్గుణ 10నుండి 1939చైత్ర10 వరకు

2017 MARCH మార్చి

	సూ.ఉ.	సూ.అ.
1	6.23	6.08
8	6.18	6.10
15	6.12	6.11
22	6.07	6.12

SUN ఆది సా.దు. 4-34 ల 5-21 రాకా.సా4-41ల6-09	**పండుగలు** 1 ఆష్‌బుధవారం 2 పుత్రగణపతివ్రతం 3 శ్రీకంఠజయన్తి 8 మతత్రయేకాదశి ఉమెన్స్ డే 12 హోళీ 13 వసంతోత్సవం 14 మీనసంక్రమణం 19 శుక్రమౌఢ్యప్రారంభం 20 మేషాయనం 24 మతత్రయ ఏకాదశి 25 శనిత్రయోదశి 26 సర్వే అమావాస్య 28 ఉగాది; శుక్రమౌఢ్యమి 29 చంద్రదర్శనం	**5** అష్టమి రా3.59రోహిణి రా9.01పవ1.30ల3.00కు రావ2.18 ల 3.49 కు	**○ 12** పూర్ణిమ రా 8.24 పూర్వఫల్గుని సా5.41 రావ 1.12 ల 2.52	**19** సప్తమిపూర్తి అనూరాధ ఉ 6.14 పవ12.31ల2.19	**26** త్రయోదశిమ12.29 శతభిషం సా4.28 రావ10.34ల12.06
MON సోమ మ.దు.12-38ల1-25 మ.దు.3-00ల3-47 రాకా ఉ.7-48ల9-16		**6** నవమి రా2.02 మృగశిర సా7.42 రావ3.44ల5.16కు	**13** బ.పాడ్యమి రా 8.52 ఉత్తరఫల్గుని సా6.42 రావ3.38ల5.20	**20** సప్తమి ప 8.19 జ్యేష్ఠ ప 9.09 సావ6.03ల7.51	**27** చతుర్దశిప10.45పూర్వాభాద్ర మ3.20రావ12.16ల1.45 వైధృ మ1.45లసా6.50
TUE మంగళ పదు: 8-40 ల 9-27 రాదు.11-01ల11-48 రాకా.మ3-12ల4-41		**7** దశమి రా 12.18 ఆర్ద్ర సా 6.37 తెవ 6.02కు	**14** విదియ రా 9.50 హస్తరా8.12తెవ4.52ల వ్యతీ ప11.3లసా4.55	**21** అష్టమి ప10.32మూల ప11.51పవ11.4ల11.51 రావ10.22ల12.07	**● 28** అమావాస్యప8.27శు.పాడ్యమితె5.45 ఉత్తరాభాద్రమ1.40 రావ12.39 ల2.07కు
WED బుధ పదు.11-52ల 12-39 రాకా.మ12-15ల1-44	**1** తదియ మ3.18రేవతి రా3.16మవ3.59ల5.29కు తిథి (3+4) ద్వయం	**8** ఏకాదశిరా10.50పునర్వసు సా5.46శేవఉ7.44కు రావ1.35ల3.09కు	**15** తదియ రా11.17 చిత్త రా10.10శేవ ఉ6.36తె4.20ల6.06	**22** నవమి మ12.18 పూర్వాషాఢ మ2.07 రావ10.14ల12.24తిథి దశమి	**29** శు.విదియ రా 2.47 రేవతి ప11.39 తెవ 5.48 లగా..
THU గురు పదు.10-17ల11-04; మదు.3-00ల3-47 రాకా.మ1-43ల3-12	**2** చవితి మ1.03అశ్విని రా1.41రావ9.57ల11.27 వైధృ ప9.23ల3.00తిథిపంచమి	**9** ద్వాదశి రా9.40 పుష్యమి సా5.12 తెవ 5.53లగా	**16** చవితి రా 1.11కు స్వాతి రా 12.35 వర్జ్యంలేదు	**23** దశమిమ1.28ఉత్తరాషాఢ మ3.47రావ7.57ల9.37 తిథి ఏకాదశి	**30** తదియ రా 11.43అశ్విని ప 9.24శేవ ఉ 7.14కు సావ6.05 ల 7.32
FRI శుక్ర పదు.8-43ల9-30; మదు.12-39ల1-26 రాకా.ప10-46ల12-15	**3** పంచమి ప10.44 భరణి రా 12.04 పవ10.38ల12.08	**10** త్రయోదశిరా8.50 ఆశ్లేషసా4.58శేవ.ఉ7.28 తెవ.5.03లగా..	**17** పంచమి రా 3.26 విశాఖ రా 3.19 ఉవ6.49 ల 8.36	**24** ఏకాదశి మ1.54 శ్రవణం సా 4.45 రావ8.47ల10.24తిథి ద్వాదశి	**31** చవితి రా8.41భరణి ఉ7.06కృత్తికతె4.53 సావ6.00ల7.27
SAT శని ఉదు6-21ల7-55 రాకాప9-17ల10-46	**4** షష్ఠి ప8.24 సప్తమి తె 6.08 కృత్తిక రా10.29 పవ11.16ల12.46	**11** చతుర్దశి రా8.24 మఘ సా5.07 శేవఉ6.40 రావ 1.19 ల 2.57	**18** షష్ఠి తె 5.53 అనూరాధపూర్తి పవ7.48 ల 9.36	**25** ద్వాదశి మ 1.34 ధనిష్ఠసా4.58రావ12.01 ల1.35తిథి త్రయోదశి	కార్తులు : 4 పూర్వాభాద్ర కార్తి సా 5.23 17 ఉత్తరాభాద్ర కార్తి రా 1.55 31 రేవతికార్తిప12-42

విజయనగరం పిడపర్తి వారి క్యాలండర్

శ్రీ హేవలంబ నామ సం॥ చైత్ర శు.పంచమి నుండి వైశాఖ శు.పంచమివరకు

శాలిశకం 1939 చైత్ర 11 నుండి వైశాఖ10వరకు

2017 APRIL ఏప్రియల్

	సూ.ఉ.	సూ.అ.
1	5.59	6.14
8	5.53	6.15
15	5.49	6.17
22	5.44	6.18

SUN ఆది సా.దు. 4-37ల5-26 రాకా సా4-43ల6-15	30 పంచమి రా 12.50 మృగశిర ప 8.33 సావ 4.16ల5.44	2 షష్ఠి మ 3.16 మృగశిర రా 1.14 పవ8.06ల9.35 తిథి (6+7) ద్వయం	9 త్రయోదశి ప 9.30 ఉత్తరఫల్గుని రా1.54 పవ8.09ల9.51కు	16 పంచమి రా 10.16 జ్యేష్ఠ సా 4.39 రావ 1.38ల 3.26	23 ద్వాదశి రా 2.26 పూర్వాభాద్ర రా 1.40 పవ 8.42ల10.14
MON సోమ ప.దు. 12-31ల1-20 మ.దు. 2-58ల3-48 రాకా.ఉ7-29ల9-02	పండుగలు	3 సప్తమి మ1.05 ఆర్ద్ర రా 11.59 పవ9.12ల 10.44 తిథి అష్టమి	10 చతుర్దశి ప 10.23 హస్త రా 3.37 పవ10.53ల12.36	17 షష్ఠి రా 12.36 మూల సా 7.33 సావ 5.45ల7.33	24 త్రయోదశి రా12.05 ఉత్తరాభాద్రరా12.05 పవ10.37ల12.07
TUE మంగళ పదు: 8-24ల9-14 రాదు. 10-56ల11-45 రాకా.మ3-11ల4-43		4 అష్టమి ప 11.21 పునర్వసు రా 11.12 పవ 11.35ల1.08 కు	○ 11 పూర్ణిమ ప11.38 చిత్త తె5.42 మవ12.18ల2.02 తిథి పాడ్యమి	18 సప్తమి రా 2.37 పూర్వాషాఢ రా 10.10 ఉవ 6.13 ల 7.59 కు	25 చతుర్దశి రా 9.08 రేవతి రా 9.55 పవ10.59ల12.26
WED బుధ పదు. 11-41ల12-30 రాకా.మ12-06ల1-38		5 నవమి ప 10.04 పుష్యమి రా 10.52 ఉవ7.05ల8.40	12 బ.పాడ్యమి ప1.15 స్వాతిపూర్తి పవ 11.51 ల 1.37 తిథి విదియ	19 అష్టమితె4.07ఉత్తరాషాఢ రా12.20 ఉవ 6.53 ల 8.38 తెవ 4.35 లగా	● 26 అమావాస్య సా 5.46 అశ్వని సా 7.20 మవ 3.46 ల5.12రావ3.48ల5.13
THU గురు పదు. 10-02ల10-51; మదు. 2-58ల3-48 రాకా.మ1-38ల3-10		6 దశమి ప 9.16 ఆశ్లేష రా 11.00 పవ11.43ల1.18కు	13 విదియ మ 3.11స్వాతి ప 8.05 మవ 2.19 ల 4.06 శూన్యతిథి	20 నవమి తె 4.55 శ్రవణం రా 1.51 శేవ ఉ 6.17కు	27 శు.పాడ్యమి మ2.09భరణి సా 4.31రావ3.04 ల 4.28 తిథి(1.2) ద్వయం
FRI శుక్ర పదు. 8-23 ల 9-12; మదు. 12-30 ల 1-19 రాకా.ప10-32ల12-05		7 ఏకాదశి ప 8.55 మఘ రా 11.34 పవ 11.16ల 12.54	14 తదియ సా 5.24 విశాఖ ప 10.46 మవ 3.15ల5.03	21 దశమి తె 4.55 ధనిష్ఠ రా 2.36 ఉవ 5.57ల 7.36	28 విదియ ప 10.29 కృత్తిక మ 1.39 రావ 3.51ల 5.16
SAT శని ఉదు. 5-59ల7-37కు రాకా.ప9-03ల10-35	1 పంచమి సా 5.50 రోహిణి రా 2.54 సావ 7.33ల 9.01	8 ద్వాదశి ప 9.00 పూర్వఫల్గునిరా12.32 ఉవ7.53 ల 9.33	15 చవితి సా 7.48 అనూరాధ మ1.40 సావ7.58ల9.46	22 ఏకాదశి రా 4.05 శతభిషం రా 2.32 పవ 9.46 ల 11.22	29 తదియను 5.46 చవితి రా3.40 రోహిణి ప10.56 మవ 3.58 ల 5.24

పండుగలు

1 శ్రీపంచమి
4 స్మార్త మాధ్వ శ్రీరామనవమి
7 మతత్రయ ఏకాదశి వరల్డ్ హెల్త్ డే
8 శనిత్రయోదశి
9 పామ్‌సన్‌డే
11 పొడగట్లపల్లి పోలేరమ్మ తీర్థం హజరత్‌ఆలీస్‌బర్త్‌డే
13 మేష సంక్రమణం
14 అంబేద్కర్‌జయంతి గుడ్ ఫ్రైడే, ఈష్టర్‌శనివారం
16 మత్స్యజయంతి
19 వృషభాయనం
22 స్మార్త ఏకాదశి
23 శ్రీవైష్ణవ మాధ్వఏకాదశి
23 లో ఆదివారం
24 వరాహజయన్తి మాసశివరాత్రి
25 వాజసనేయీఅమా. షాబ్-ఇ-మీరజ్
27 చంద్రదర్శనం
28 అక్షయతదియ సింహాచలచందనోత్సవం
30 శ్రీశంకరాచార్యజయన్తి రామానుజాచార్యజయన్తి

కార్తులు :
13 అశ్విని కార్తి రా 2.05
27 భరణికార్తి సా5.53

బ్రహ్మశ్రీ పిడపర్తి వీరేశ్వరశాస్త్రి మరియు సోదరులచే రచించబడినది. పొడగట్లపల్లి - 08855-256064, 9490879850, 9299651639

శ్రీ హేవళంబ నామ సం॥ వైశాఖశు.
షష్టినుండి జ్యేష్ఠ శు.షష్టి వరకు
శాలిశకం1939 వైశాఖ 11 నుండి జ్యేష్ఠ 10 వరకు

2017 MAY మే

	సూ.ఉ.	సూ.అ.
1	5.39	6.21
8	5.36	6.23
15	5.33	6.25
22	5.31	6.27

SUN ఆది సా.దు. 4-41 ల 5-32 రాకా.సా4-47ల6-22	కార్తులు 11 కృత్తికకార్తి మ 12.04 24 రోహిణికార్తి ప 8.17	**7** ద్వాదశి రా 9.43 ఉత్తరఫల్గుని ఉ7.45 సావ 4.50ల6.34కు	**14** తదియ ప 10.17 మూల రా 2.08 రావ 12.20ల2.08	**21** దశమి సా 4.42 పూర్వాభాద్రప11.11 రావ8.23ల9.55	**28** తదియ మ2.05 ఆర్ద్ర మ3.31 రావ2.28ల3.56 తిథి(3+4) ద్వయం
MON సోమ మ.దు.12-25ల1-16 మ.దు.2-58ల3-49 రాకా ఉ.7-14ల8-49	**1** షష్టి రా 10.32 ఆర్ద్ర ఉ6.37 పునర్వసు తె5.16 సావ 5.57 ల 7.28	**8** త్రయోదశి రా 11.16 హస్త ప 9.43 సావ 6.30ల 8.15	**15** చవితి మ12.39పూర్వా షాఢ తె 4.56పవ12.51 ల2.38కు తిథి పంచమి	**22** ఏకాదశి మ2.44 ఉత్తరాభాద్ర ప10.10రావ 9.17ల10.46తిథి(11+12)ద్వ	**29** చవితి ప 11.07 పునర్వసు మ1.25 రావ8.56ల10.26కు
TUE మంగళ పదు: 8-11 ల 9-02 రాదు.10-52ల11-43 రాకా.మ3-11ల4-46	**2** సప్తమి రా 8.52 పుష్యమి తె 4.32 మవ1.01ల2.34	**9** చతుర్దశి రా 1.07 చిత్త మ 12.01 సావ 6.13ల8.00	**16** పంచమి మ 2.47 ఉత్తరాషాఢపూర్తి పవ1.46ల3.32షూ.తిథి	**23** ద్వాదశి మ12.03 రేవతి ప 8.24 రావ2.26ల3.52 తిథి త్రయోదశి	**30** పంచమి ప 8.47 పుష్యమి ప 11.57 రావ 12.22ల1.55
WED బుధ పదు.11-34ల12-25 రాకా.మ11-59ల1-35	**3** అష్టమి సా 7.52 ఆశ్లేష తె 4.29 సావ 5.17ల6.53	○ **10** పూర్ణిమ రా 3.12 స్వాతి మ 2.34 రావ 8.49ల10.36	**17** షష్టి సా 4.32 ఉత్తరాషాఢ ఉ7.26 పవ11.46ల1.30కు	**24** త్రయోదశి ప8.48చతు ర్దశి తె 5.08అశ్విని ఉ 6.02 భరణిరా3.14రావ2.31ల3.56	**31** షష్టి ఉ 7.11 ఆశ్లేష ప 11.13 రావ11.14ల12.50
THU గురు పదు.9-52ల10-43; మదు.2-58ల3-49 రాకా.మ1-35ల3-11	**4** నవమి సా 7.30 మఘ తె 5.02 సావ 4.46ల6.24	**11** బ.పాడ్యమి తె5.28 విశాఖ సా 5.19 రావ 9.48ల11.36	**18** సప్తమి సా 5.43 శ్రవణం ప 9.26 మవ1.40ల3.22కు	● **25** అమావాస్య రా 1.14 కృత్తిక రా 12.11 మ1.43ల3.07కు	
FRI శుక్ర పదు.8-10ల9-01; మదు.12-25ల1-16 రాకా.ప10-24ల11-59	**5** దశమి సా 7.44 పూర్వఫల్గునిపూర్తి మవ1.24ల3.04కు	**12** విదియపూర్తి అనూరాధ రా 8.13 రావ 2.31ల4.19	**19** అష్టమి సా 6.11 ధనిష్ఠ ప 10.48 సావ6.11ల7.49కు	**26** జ్యేష్ఠశు.పాడ్యమిరా9.18 రోహిణి రా9.04 మవ2.06 ల3.30కురావ1.58ల3.22కు	
SAT శని ఉదు5-36ల7-18 రాకాప8-48ల10-24	**6** ఏకాదశి రా 8.30 పూర్వఫల్గుని ఉ6.09 మవ 1.50ల3.32	**13** విదియ ఉ 7.52 జ్యేష్ఠ రా 11.11 వర్జ్యములేదు	**20** నవమి సా 5.52 శతభిషం ప11.24 సావ5.45ల7.20కు	**27** విదియ సా 5.32 మృగశిర సా 6.07 రావ1.36ల3.02కు	

పండుగలు

1 మేడే
2 విద్యారణ్యజయన్తి
4 శ్రీవైష్ణవశ్రీరామజయన్తి
కర్తరిప్రవేశం
6 మతత్రయ ఏకాదశి
9 శ్రీనృసింహజయన్తి
10 బుద్ధపూర్ణిమ
మదర్స్ డే
11 పెద్దకర్తరి ప్రారంభం
12 షాబ్-ఇ-బరత్
14 వృషభ సంక్రమణం
20 మిధునాయనం
21 హనుమజ్జయంతి
రోశ్‌షల్‌ఆదివారం
22 మతత్రయేకాదది
24 మాసశివరాత్రి
25 సర్వేఅమావాస్య
27 చంద్రదర్శనం
28 కర్తరీత్యాగం

బ్రహ్మశ్రీ పిడపర్తి వీరేశ్వరశాస్త్రి మరియు సోదరులచే రచించబడినది. పాడగట్లపల్లి - 08855-256064, 9490879850, 9299651639

విజయనగరం పిడపర్తి వారి క్యాలండర్

శ్రీహేవళంబ నామసం॥ జ్యేష్ఠ శు.సప్తమి నుండి ఆషాఢ శు.సప్తమి వరకు

శాలిశకం1939 జ్యేష్ఠ 11నుండి ఆషాడ 9 వరకు

2017 JUNE జూన్

	సూ.ఉ.	సూ.అ.
1	5.30	6.31
8	5.30	6.33
15	5.31	6.35
22	5.32	6.37

పండుగలు

- 5 మతత్రయనిర్జలేకాదశి
- 6 శంకరులకైలాసగమనం
- 8 శ్రీవైష్ణవ శ్రీనృసింహ జయన్తి
- 9 మహాజ్యేష్ఠి
- 11 ట్రినిటిసన్‌డే
- 15 మిథున సంక్రమణం కార్పస్‌క్రిష్టి
- 17 షహదల్-ఇ-హజరత్
- 20 మతత్రయ ఏకాదశి
- 21 కూర్మజయన్తి,దక్షిణాయనపుణ్యకాలం ఫాదర్స్‌డే
- 22 మాసశివరాత్రి
- 23 సర్వే అమావాస్య
- 25 చంద్రదర్శనం; జగన్నాథస్వామి రథయాత్ర
- 26 రంజాన్
- 28 స్కందపంచమి
- 29 కుమారషష్ఠి

SUN ఆది సా.దు. 4-48ల5-41 రాకా.సా4-55ల6-32		**4** దశమి ప 8.03 హస్త మ 3.24 రావ12.12ల1.58	**11** విదియ రా11.15మూల ప8.05ఉవ 6.07ల8.05 సావ 6.47 ల 8.34	**18** నవమి రా 3.17 ఉత్తరాభాద్ర సా6.29 శేవ ఉ 5.51కు	**25** విదియ రా1.02 పునర్వసు రా11.25 మవ12.41ల2.07
MON సోమ మ.దు.12-28ల1-20 మ.దు.3-04ల3-57 రాకా ఉ.7-08ల8-46		**5** ఏకాదశి ప 9.43 చిత్త సా 5.47 రావ12.0ల1.47కు	**12** తదియ రా1.18 పూర్వాషాఢప10.50 సావ7.40ల9.26కు	**19** దశమి రా 1.12 రేవతి సా 5.26 ఉవ 5.58ల7.30కు	**26** తదియ రా 10.12 పుష్యమి రా 9.23 ఉవ 6.44ల8.12
TUE మంగళ పదు: 8-06ల8-59 రాదు.10-56ల11-48 రాకా.మ3-18ల4-56		**6** ద్వాదశి ప 11.43 స్వాతి రా 8.27 రావ2.43ల4.31కు	**13** చవితి రా 3.03 ఉత్తరాషాఢ రా1.22 సావ5.44ల7.29	**20** ఏకాదశి రా 10.29 అశ్విని మ3.43మ12.00 ల1.29రావ12.25ల1.52	**27** చవితి రా 8.01 ఆశ్లేష సా 7.58 పవ9.26ల10.56
WED బుధ పదు.11-36ల12-28 రాకా.మ12-02ల1-40		**7** త్రయోదశి మ1.56 విశాఖ రా11.18 రావ 3.47 లగా	**14** పంచమి తె 4.22 శ్రవణం మ 3.33 సావ7.50ల9.33	**21** ద్వాదశి సా7.14 భరణి మ 1.27 రావ12.06ల1.31కు	**28** పంచమి సా 6.33 మఘ సా7.17 ఉవ7.38ల9.11 రా3.19ల4.55
THU గురు పదు.9-50ల10-43; మదు.3-03ల3-55 రాకా.మ1-39ల3-16	**1** సప్తమి ఉ 6.20 మఘ ప 11.15 సావ 7.30 ల 9.09 కు	**8** చతుర్దశి సా 4.17 అనూరాధ రా 2.14 శేవ ఉ 5.35 కు	**15** షష్ఠి తె 5.09 ధనిష్ఠ సా 5.15 రావ 12.47ల2.27	**22** త్రయోదశి మ3.38కృత్తిక ప10.45రావ12.47ల2.11కు తిథి(13.14)ద్వయం	**29** షష్ఠి సా 5.53 పూర్వఫల్గుని సా7.23 రావ2.51ల4.31
FRI శుక్ర పదు.8-06ల8-58; మదు.12-27ల1-19 రాకా.ప10-23ల12-01	**2** అష్టమి ఉ 6.15 పూర్వఫల్గుని మ12.01 సావ 7.39 ల9.21	○ **9** పూర్ణిమ సా6.40 జ్యేష్ఠ తె 5.11 పవ8.31 ల10.19	**16** సప్తమి తె 5.15 శతభిషం సా 6.22 రావ12.53ల2.31	**23** చతుర్దశి ప11.50రోహి ఉ 7.49మృగశిర తె4.49 మవ12.43ల2.06తిథి30స్థా	**30** సప్తమి సా 6.01 ఉత్తరఫల్గుని రా8.16 తేవ 5.13లగా
SAT శని ఉదు5-30ల7-14 రాకాప8-45ల10-23	**3** నవమి ఉ 6.51 ఉత్తరఫల్గుని మ1.26 రావ10.31ల12.15	**10** బ.పాడ్యమి రా9.01 మూలపూర్తి మవ2.09ల3.57	**17** అష్టమి తె 4.39 పూర్వాభాద్ర సా6.47 తేవ4.16లగా	● **24** అమావాస్య ప8.01శు.పాడ్యమి తె4.21ఆర్ద్ర రా 1.58 మవ 12.14ల1.38కు	కార్తులు : 8 మృగశిర కార్తె ఉ 6.07 21 ఆర్ద్ర కార్తె తె 5.09

బ్రహ్మశ్రీ పిడపర్తి వీరేశ్వరశాస్త్రి మరియు సోదరులచే రచించబడినది. పొడగట్లపల్లి - 08855-256064, 9490879850, 9299651639

2017 JULY జూలై

శ్రీ హేవళంబనామ సం॥ ఆషాఢ శు. అష్టమి నుండి శ్రావణ శు. నవమి వరకు

శాలిశకం1939 ఆషాఢ 10 నుండి శ్రావణ 9 వరకు

	సూ.ఉ.	సూ.అ.
1	5.34	6.38
8	5.37	6.39
15	5.39	6.39
22	5.41	6.37

SUN ఆది సా.దు. 4-55ల5-47 రాకా.సా5-01ల6-39	**30** సప్తమి ప 8.07 చిత్త ఉ 7.23 మవ 1.31ల 3.16	**2** నవమి రా 8.20 చిత్త రా 12.00 ఉవ 6.34ల8.18	○ **9** పూర్ణిమ ప 9.37 పూర్వాషాఢ సా4.48 రావ1.36ల3.21కు	**16** సప్తమి మ1.37 రేవతి రా12.20మవ12.34 ల2.08 తిథి అష్టమి	● **23** అమావాస్య మ 3.16 పునర్వసు ప 9.53సావ5.09 ల6.36 తిథి(30+1)ద్వయం
MON సోమ మ.దు.12-33ల1-26 మ.దు.3-10ల4-03 రాకా ఉ.7-13ల8-51	**31** అష్టమి ప 9.47 స్వాతి ప 9.39 మవ 3.53 ల 5.40	**3** దశమి రా 10.16 స్వాతి రా 2.35 ఉవ6.12ల7.58కు	**10** బ.పాడ్యమి ప11.26 ఉత్తరాషాఢ సా7.09 రావ11.29ల1.13కు	**17** అష్టమి మ 12.05 అశ్విని రా 11.18 సావ7.28 ల 9.00	**24** శు.పాడ్యమి మ12.23 పుష్యమి ఉ 7.43సావ7.36 ల9.05 తిథిద్వితీయ
TUE మంగళ పదు: 8-12ల9-04 రాదు.11-02ల11-54 రాకా.మ3-23ల5-01		**4** ఏకాదశి రా 12.30 విశాఖ తె 5.27 పవ 8.52ల10.40	**11** విదియ మ12.57 శ్రవణం రా 9.11 రావ 1.27 ల 3.09తిథి తృతీయ	**18** నవమి ప 10.00 భరణి రా 9.45 పవ 8.17 ల 9.47	**25** విదియ ప 9.58 ఆశ్రేష ఉ 6.00 మఘ తె 4.51 సావ5.26ల6.58కు
WED బుధ పదు.11-41ల 12-34 రాకా.మ12-07ల1-45		**5** ద్వాదశి రా 2.52 అనూరాధపూర్తి పవ 9.57ల11.45	**12** తదియ మ2.04 ధనిష్ఠ రా 10.49 వర్జ్యములేదు తిథిచతుర్థి	**19** దశమి ఉ 7.26 ఏకాదశి తె 4.27 కృత్తిక సా 7.45 పవ 8.45ల10.13	**26** తదియ ప 8.09 పూర్వఫల్గుని తె 4.23 మవ 12.42 ల 2.16
THU గురు పదు.9-57ల10-49; మదు.3-11ల4-03 రాకా.మ1-46ల3-24		**6** త్రయోదశి తె 5.15 అనూరాధ ప 8.24 మవ2.41ల4.29	**13** చవితి మ 2.45 శతభిషం రా12.00 ఉవ 6.22ల8.03 శూన్యతిథి	**20** ద్వాదశి రా 1.13రోహిణి సా 5.25 పవ 10.12 ల 11.38రావ10.25ల11.51	**27** చవితి ఉ 7.01 ఉత్తరఫల్గుని తె 4.39 పవే11.41ల1.18కు
FRI శుక్ర పదు.8-13ల9-05; మదు.12-34ల1-26 రాకా.ప10-30ల12-08		**7** చతుర్దశి పూర్తి జ్యేష్ఠ ప 11.21 రావ 8.17ల10.04	**14** పంచమి మ 2.56 పూర్వాభాద్రరా12.41 ఉవ6.35ల8.14 తిథి(5.6)ద్వ	**21** త్రయోదశి రా 9.50 మృగశిర మ 2.53 రావ10.23ల11.49	**28** పంచమి ఉ 6.38 హస్త తె 5.40 మవ 1.25 ల 3.05
SAT శని ఉదు5-34ల7-19 రాకాప8-50ల10-29	**1** అష్టమి సా 6.52 హస్త రా9.50 శేవ ఉ6.55కు	**8** చతుర్దశి ఉ 7.31 మూలమ2.10మవ12.23 ల2.10రావ12.49ల2.35	**15** షష్ఠి మ 2.34 ఉత్తరా భాద్ర రా12.48పవ10.20 ల11.56 తిథి సప్తమి	**22** చతుర్దశి సా 6.28 ఆర్ద్ర మ 12.19 రావ11.05ల12.32కు	**29** షష్ఠి ఉ 7.01 చిత్త పూర్తి మవ2.14ల3.57

పండుగలు

3 పునర్యాత్ర
4 మతత్రయ(శయన) తొలి ఏకాదశి
5 ప్రస్వాపనమహోత్సవం
7 ఫ్రెండ్‌షిప్‌డే
9 గురు(వ్యాస)పూర్ణిమ
16 కర్కాటకసంక్రమణం
19 స్మార్త ఏకాదశి
20 శ్రీవైష్ణవమాధ్వ ఏకాదశి
21 మాసశివరాత్రి
22 సింహాయనం, వాజసనేయీ అమావాస్య
24 చంద్రదర్శనం
25 మంగళగౌరీవ్రతం
27 ఋగ్వేదులకుపాకర్మ కార్తులు
5 పునర్వసుకార్తి తె 4.41
19 పుష్యమికార్తి తె 4.16

విజయనగరం పిడపర్తి వారి క్యాలండర్

2017 AUGUST ఆగస్టు

శ్రీ హేవళంబనామ సం॥ శ్రావణ.శు నవమి నుండి భాద్రపద శు.దశమి వరకు

శాలిశకం1939 శ్రావణ10నుండి భాద్రపద9వరకు

	సూ.ఉ.	సూ.అ.
1	5.44	6.34
8	5.46	6.31
15	5.48	6.27
22	5.49	6.23

పండుగలు

3 మతత్రయ ఏకాదశి
4 వరలక్ష్మీవ్రతం
5 శని త్రయోదశి
7 విఘనసజయంతి చంద్రదర్శనం
11 సంకష్టచతుర్థి
14 స్మార్తమాధ్వ శ్రీకృష్ణాష్టమి
15భారతస్వాతంత్ర్యదినోత్సవం
16 సింహసంక్రమణం
18 మతత్రయ ఏకాదశి
19 శని త్రయోదశి
20 మాసశివరాత్రి

వారం					
SUN ఆది సా.దు. 4-50ల5-41 రాకా.సా4-56ల6-32		**6** చతుర్దశి రా10.29 ఉత్తరాషాఢరా 1.46 పవ8.19ల10.04	**13** షష్ఠి రా 9.32 రేవతి ఉ 5.50 అశ్విని తె 5.04 రావ 1.12ల 2.45	**20** చతుర్దశి రా 2.10 పుష్యమి సా 5.22 తెవ 5.21 లగా	**27** షష్ఠి రా 10.42 స్వాతి సా 5.45 రావ 11.55ల1.41
MON సోమ మ.దు.12-34ల1-25 మ.దు.3-07ల3-58 రాకా ఉ.7-21ల8-57		○ **7** పూర్ణిమ రా 11.41 శ్రవణం రా 3.33 ఉవ 6.14 ల 7.47	**14** సప్తమి సా 7.46 భరణి రా 3.56 మవ 2.13ల 3.45	● **21** అమావాస్య రా12.00 ఆశ్లేషమ3.51శే.వఉ6.51కు రావ3.17ల4.49 కు	**28** సప్తమి రా 12.37 విశాఖ రా 8.10 రావ 12.38ల2.25
TUE మంగళ పదు: 8-18ల9-09 రాదు.11-02ల11-54 రాకా.మ3-22ల4-58	**1** నవమి ప 11.54 విశాఖ మ 12.21సావ 4.50 ల 6.38 తిథి దశమి	**8** బ.పాడ్యమి రా12.25 ధనిష్ఠ తె 4.53 ఉవ 7.46ల9.27	**15** అష్టమి సా 5.40 కృత్తిక రా 2.31 మవ 3.14 ల 4.44	**22** శు.పాడ్యమి రా 10.16 మఘ మ 2.43 రావ 10.30ల12.03	**29** అష్టమి రా 2.53 అనూరాధ రా 10.57 తెవ 5.14 లగా
